# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక | తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యస్.మహేశ్వరరెడ్డి | మంగళవారం 01 ఏప్రిల్, 2025 | సంపుటి : 04 / సంచిక : 59/ పేజీలు : 8 / వెల : రూ.5/-




కోల్‌కతాపై ఘన విజయం..



## విద్యార్థులకు అలెర్ట్..!

**పదో తరగతి పరీక్ష ఉందా లేదా..**

**కీలక ప్రకటన చేసిన విద్యాశాఖ..**

ఏపీలో జరుగుతున్న పదో తరగతి పరీక్షలపై విద్యా శాఖ అధికారులు కీలక ప్రకటన చేశారు. మంగళ వారం సోషల్ స్టడీస్ పరీక్షపై సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఎవ్వరూ నమ్మొద్దని కోరారు. దీనిపై ఓ పత్రికా ప్రకటనను విడుదల చేస్తూ విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు ఈ సమాచారాన్ని చేరవేయాలని కోరారు. పరీక్షలపై ఎలాంటి వదంతులను నమ్మొద్దని ప్రశాంతంగా పరీక్ష పూర్తి చేయాలని విద్యార్థులకు సూచించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న పదో తరగతి పరీక్షల్లో భాగంగా మంగళవారం (01.04.2025) సోషల్ స్టడీస్ పరీక్ష యథావిధిగా నిర్వహిస్తున్నామని పాఠశాల విద్యా సంచాలకులు శ్రీ విజయ్ రామరాజు.వి. ఐఏఎస్, ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్ష ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:45 వరకు ఉంటుం దన్నారు. దీంతో పరీక్ష నిర్వహణకు సంబంధించిన అందరూ అధికారులు ఎలాంటి అపోహలు లేకుండా పరీక్ష సజావుగా నిర్వహించాలని సూచించారు. ఈ విషయాన్ని ఆర్జేడీలు, జిల్లా విద్యాశాఖాధికారులు, సంబంధిత అధికారులు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు తెలపాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరుగుతున్న సంగతి తెలిసిందే. మొదట ఈ పరీక్షలు ..2వ పేజీలో

## విజయవాడ బైపాస్‌కు సీఎం...

# పచ్చజెండా


**ముందుగా అనుకున్న ప్రకారమే జూన్ ఆఖరుకు రాకపోకలు**

విజయవాడ బైపాస్ రోడ్డుకు ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ముందు అనుకున్న ప్రణాళిక ప్రకారం బైపాస్ పూర్తిచేసి, జూన్ ఆఖరునాటికి వాహనాల రాకపోకలకు అనుమతిస్తారు. జూన్ నాటికి పెండింగ్ పనులు పూర్తిచేసి కాజ నుంచి వెంకటపాలెం, గొల్లపూడి మీదుగా చిన్నఅవుటపల్లి వరకు బైపాస్‌ను అందుబాటులోకి తీసుకువస్తారు.

**తర్వాత 4 చోట్ల అండర్‌పాస్‌ల నిర్మాణం**

**రాజధానిలో కార్యకలాపాలు ప్రారంభమైన నేపథ్యంలో నిర్ణయం**

విజయవాడ బైపాస్ రోడ్డుకు ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.



**అమరావతి :** విజయవాడ బైపాస్ రోడ్డుకు ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ముందు అనుకున్న ప్రణాళిక ప్రకారం బైపాస్ పూర్తిచేసి, జూన్ ఆఖరునాటికి వాహనాల రాకపోకలకు అనుమతిస్తారు. జూన్ నాటికి పెండింగ్ పనులు పూర్తిచేసి కాజ నుంచి వెంకటపాలెం, గొల్లపూడి మీదుగా చిన్నఅవుటపల్లి వరకు బైపాస్‌ను అందుబాటులోకి తీసుకువస్తారు. ఆ తర్వాత నాలుగు గ్రిడ్ రోడ్ల వద్ద అండర్‌పాస్‌లు నిర్మించనున్నారు. రాజధాని ప్రాంతంలో ముమ్మరంగా కార్యకలాపాలు మొదలైన నేపథ్యంలో ఈ ప్రాంతం మీదుగా వెళ్లే బైపాస్ తక్షణమే అందుబాటులోకి వచ్చేలా చూసేందుకు సీఎం ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో రాజధాని ప్రాంతానికి కీలక హైవే అందుబాటులోకి రావడమే కాకుండా, అక్కడి నిర్మాణాలకు అవసరమైన మెటీరియల్‌ను సులువుగా తరలించేందుకు కూడా అవకాశం ఏర్పడుతుంది. కాజ నుంచి గొల్లపూడి మీదుగా చిన్నఅవుటపల్లి వరకు ఉన్న విజయవాడ బైపాస్ (చెన్నై-కోల్‌కతా హైవే బైపాస్) ఉండగా, అందులోని కాజ-గొల్లపూడి ప్యాకేజీ 17.88 కి.మీ.ఉంది. ఇది రాజధాని ప్రాంతంలోని 9 గ్రిడ్ రోడ్ల మీదుగా వెళ్తుంది. వీటిలో ఇ-3, ఇ-8, ఇ-10, ఇ-13, ఇ-15 గ్రిడ్ రోడ్లు క్రాస్ అయ్యేచోట్ల ఎన్‌హెచ్ఏఐ అండర్ పాస్‌లను నిర్మించింది. దీనివల్ల ఆయా గ్రిడ్ రోడ్లలో రాకపోకలు సాగించే వారికి ఎలాంటి ఇబ్బందీ ఉండదు. అయితే ఇ-9, ఇ-11, ఇ-12, ఇ-14 గ్రిడ్ రోడ్ల వద్ద మాత్రం అండర్‌పాస్‌లు లేకుండానే, బైపాస్ నిర్మాణం పూర్తిచేశారు. అంటే బైపాస్ క్రాస్ అయ్యే ప్రాంతాల్లో ఆ నాలుగు గ్రిడ్ రోడ్లు శాశ్వతంగా మూసుకు పోతాయి. ఈ గ్రిడ్ రోడ్లపై రాకపోకలు సాగించేవారు.. బైపాస్ దాటి వెళ్లాలంటే మరో ప్రత్యామ్నాయ మార్గంలో వెళ్లక తప్పని పరిస్థితి నెలకొంది. ఈ విషయం తెలిసినా గత వైకాపా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు. దీంతో ఎన్‌హెచ్ఏఐ అధికారులు పనులు చేసేశారు.

**అండర్‌పాస్‌లు ఉండాలని చంద్రబాబు పట్టు..**కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. ..2వ పేజీలో



## రాష్ట్రానికి వాన్‌గార్డ్

**దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్‌లో జీసీసీ**

**ఏఐ, డేటా ఎనాలసిస్, మొబైల్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు**

**ఈ ఏడాది చివరినాటికి ప్రారంభం**

**నాలుగేళ్లలో 2,300 ఉద్యోగావకాశాలు**

2లో

ప్రపంచంలోని అత్యంత ప్రతిష్ఠాత్మక సంస్థల్లో ఒకటైన వాన్‌గార్డ్ కంపెనీ హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్(జీసీసీ)ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. మన దేశంలో 'వాన్‌గార్డ్' నెలకొల్పే తొలి జీసీసీ ఇదే కావడం విశేషం.

# హెచ్‌సీఏపై 'విజి'లెన్స్'

- విచారణకు ఆదేశించిన సీఎం రేవంత్‌రెడ్డి
- సన్‌రైజర్స్‌ను వేధిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక
- క్రికెట్ సంఘం పాలన వ్యవహారాలపై ఆరా

**హైదరాబాద్ :** హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ)- ఐపీఎల్ ఫ్రాం చైజీ సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య వివాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించారు. ఐపీఎల్ మ్యాచ్‌ల సమయంలో సన్‌రైజర్స్ ఫ్రాంచైజీని హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు బెదిరించడం పట్ల సీఎం తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ వ్యవహారంపై విజిలెన్స్ విచా రణకు ఆదేశించారు. హెచ్‌సీఏ అధ్య క్షుడి వేధింపులు, సంఘం పాలన వ్యవహారాలు, సన్‌రైజర్స్ ఎదుర్కొంటు న్న ఇబ్బందులపై సమగ్ర నివేదిక స మర్పించాలంటూ సోమవారం విజిలె న్స్ డీజీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డికి సీఎం ఆదేశాలు జారీచేశారు. ఉచిత పాస్‌ల కోసం బ్లాక్‌మెయిల్ నేపథ్యం లో హైదరాబాద్‌ను వదిలి వెళ్లిపోతా మంటూ సన్‌రైజర్స్ రాసిన లేఖపై ప్రచురించిన కథనం సంచలనం సృష్టించింది. క్రికెట్ అభిమానుల్లోనే కాక రాజకీయ వర్గాల్లోనూ చర్చనీ యాంశంగా మారిన ఈ వ్యవహారాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్రంగా పరిగణించారు. అధ్యక్షుడు జగన్‌మో హన్‌రావు సహా హెచ్‌సీఏ సభ్యులె వరైనా సన్‌రైజర్స్‌ను వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌కు నష్టం కలిగించే ఎలాంటి చర్యలనూ ఉపేక్షించబోమని సీఎం స్పష్టమైన సంకేతాలిచ్చారు. సీఎం ఆదేశాల మేరకు సన్‌రైజర్స్‌తో హెచ్‌సీఏ అ ధ్యక్షుడు వ్యవహరించిన తీరు.. టిక్కెట్ల అమ్మకం, కొనుగోలు, బ్లాక్‌లో విక్రయాలు.. క్రికెట్ సంఘం రోజు వారీ పరిపాలన వ్యవహారాలపై విజి లెన్స్ శాఖ సమగ్ర విచారణ చేపట్ట నున్నట్లు తెలుస్తోంది. అదే జరిగితే హెచ్‌సీఏలో ఆర్థిక అవకతవకలు, జట్ల సెలెక్షన్స్ అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశముంది. "నివేదిక వచ్చిన తర్వాత తప్పు చేసిన వాళ్లు హెచ్‌సీఏలో ఎంత పెద్దవాళ్లైనా కఠినమైన చర్యలు తప్పవు.



బాధ్యులెవరూ తప్పించుకోలేరు. ఈ విషయాన్ని సీఎం చాలా సీరియస్‌గా తీసుకున్నారు. హైదరాబాద్‌ను వీడాలన్న సన్‌రైజర్స్ నిర్ణయం పట్ల ఆందోళన వ్యక్తంచేశారు. సన్‌రైజర్స్ ప్రయోజనాలు కాపాడతామన్న భరోసా ఇవ్వాలని భావిస్తున్నారు" అని ముఖ్యమంత్రి కార్యాలయం వర్గాలు తెలిపాయి. ఐపీఎల్ సన్నాహాల నేపథ్యంలో ఈ ఏడాది ఫిబ్రవరిలోనే హెచ్‌సీఏ అధ్యక్షుడు- సన్‌రైజర్స్ యాజమాన్యం మధ్య విభేదాలు తలెత్తాయి. ఉప్పల్ స్టేడియం ఆధునికీకరణ విషయంలో మొదలైన విభే దాలు.. ఐపీఎల్ మ్యాచ్‌ల పాస్‌లు, టిక్కెట్ల వ్యవ హారంతో మరింత ముదిరాయి. పెయింటింగ్, కార్పొరేట్ బాక్సుల మరమ్మతులు, స్టాండ్లలో పునర్నిర్మాణ పనులు సహా స్టేడియం ఆధునికీకణ కోసం హెచ్‌సీఏకు సన్‌రైజర్స్ కోట్ల రూపాయలు అందజేసింది. అయితే స్టేడియం ఆధునికీకరణ తనే చేసినట్లుగా మీడియాకు జగన్‌మోహన్‌రావు ఇంటర్వ్యూలు ఇవ్వడం పట్ల సన్‌రైజర్స్ అభ్యంతరం వక్తంచేసింది. దీనిపై తీవ్రంగా స్పందించిన జగన్‌మోహన్‌రావు.. సన్‌రైజర్స్ సిబ్బందిని బెదిరించినట్లు ఫ్రాంచైజీ తన ఈమెయిల్‌లో పేర్కొంది. "హైదరాబాద్‌లో వీరు అడుగుపెట్టకుండా చేస్తా"నంటూ తమ సిబ్బందిని హెచ్చరించడాన్ని తప్పుబట్టింది. కొన్ని రోజుల తర్వాత తాను కొనుక్కునేందుకు 3900 టిక్కెట్లు అందుబాటులో ఉంచాలంటూ ఈమెయిల్ రాసినట్లు సన్‌రైజర్స్ పేర్కొంది. హెచ్‌సీఏకు సన్‌రైజర్స్ ఇచ్చే 3900 (10 శాతం) కాంప్లిమెంటరీ పాస్‌లకు ఇవి అదనం. వేలం సంఖ్యలో టిక్కెట్లు ఒక్కరికే అమ్మితే సన్‌రైజర్స్ అభిమానులకు అన్యాయం చేసిన ట్లవుతుందని.. ..2వ పేజీలో

## కార్యకర్తల సంక్షేమానికే

# తొలి ప్రాధాన్యం

**మేలో కడపలో మహానాడు**

**అభిప్రాయభేదాలను ఇన్‌ఛార్జి మంత్రులు సమన్వయం చేయాలి**

**కార్యకర్తలతో ముఖాముఖిలో మంత్రి లోకేశ్**

తెదేపాలో కార్యకర్తలకే అగ్రతాంబూలమని, తర్వాతే ఎవరైనా అని పార్టీ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో సోమవారం ఆయన పర్యటించారు. అనకాపల్లి-అచ్యుతాపురం మధ్య రూ.243 కోట్లతో చేపట్టనున్న రహదారి విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు.



**అనకాపల్లి :** తెదేపాలో కార్యకర్తలకే అగ్ర తాంబూలమని, తర్వాతే ఎవరైనా అని పార్టీ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో సోమవారం ఆయన పర్యటించారు. అనకాపల్లి-అచ్యుతాపు రం మధ్య రూ.243 కోట్లతో చేపట్ట నున్న రహదారి విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎంపిక చేసిన 400 మంది కార్యక ర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహిం చారు. ముఖాముఖిలో వారి ఇబ్బం దులను అడిగి తెలుసుకున్నారు. ఉత్తమ కార్యకర్తలను సత్కరించారు. కార్యకర్తల సంక్షేమంపై ఎక్కువ దృష్టి పెట్టామని, కష్టపడి పనిచేసే ప్రతి ..2వ పేజీలో

సూర్య



# హెచ్‌సీఏపై 'విజి'లెన్స్'

**(మొదటిపేజి తరువాయి)** 1000 కంటే ఎక్కువ ఇవ్వలేమని ఫ్రాంచైజీ జవాబిచ్చింది. దీనిపై జగన్‌మోహన్‌రావు తమ సిబ్బందిపై గట్టిగా అరవడంతో చివరికి 2000 టిక్కెట్లు ఇచ్చేందుకు అంగీకరించింది. అయితే ఈ టిక్కెట్లను వ్యక్తులు తీసుకుంటే బ్లాక్‌లో విక్రయించే ప్రమాదం ఉన్నందున హెచ్‌సీఏ అధికారిక బ్యాంకు ఖాతా నుంచి కొనాలని షరతు విధించింది. దీనిపై జగన్‌మోహన్‌రావు స్పందించలేదని సన్‌రైజర్స్ స్పష్టంచేసింది. కానీ ఈనెల 27న లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో మ్యాచ్ సందర్భంగా జగన్‌మోహన్‌రావు బ్లాక్‌మెయిల్, బెదిరింపులకు పాల్పడినట్లు హెచ్‌సీఏ కోశాధికారి, ఎపెక్స్ కౌన్సిల్ సభ్యులకు విడివిడిగా రాసిన ఈమెయిల్స్‌లో సన్‌రైజర్స్ ఆరోపించింది. "హెచ్‌సీఏ కార్యదర్శి, సీఈఓ, కోశాధికారి, ఇతర సభ్యులతో మాకెలాంటి సమస్యలు లేవు. ఐపీఎల్ మ్యాచ్‌లకు పూర్తిగా సహకరిస్తున్న వారందరికీ కృతజ్ఞతలు. బెదిరింపులు, బలప్రయోగం, బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతున్న హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావుతోనే సమస్యంతా. ఐపీఎల్ ప్రారంభానికి ముందు సిబ్బందిని బెదిరించారు. టిక్కెట్ల కొనుగోలు కోసం తీవ్రమైన ఒత్తిడి తీసుకొచ్చారు. ఈనెల 27న లఖ్‌నవూతో మ్యాచ్‌కు ముందు చాలా ఇబ్బంది పెట్టారు. లఖ్‌నవూ యజమాని గోయెంకాకు కేటాయించిన ఎఫ్-3 బాక్సుకు తాళాలు వేశారు. అదనంగా 20 పాస్‌లు ఇస్తే తప్ప తెరవబోమంటూ బెదిరించారు. మ్యాచ్ ప్రారంభానికి గంట ముందు వరకు తాళాలు తీయకపోవడం మమ్మల్ని తీవ్ర అసౌకర్యానికి గురిచేసింది. హెచ్‌సీఏ అధ్యక్షుడి బెదిరింపులు సంఘం దృష్టికి కూడా తీసుకొచ్చాం. హెచ్‌సీఏ అధ్యక్షుడి ప్రవర్తనను బట్టి చూస్తే ఈ స్టేడియంలో సన్‌రైజర్స్ ఆడటం ఇష్టంలేనట్లుగా అనిపిస్తుంది. అదే ఉద్దేశమైతే బీసీసీఐ, తెలంగాణ ప్రభుత్వం, మా యాజమాన్యంతో సంప్రదించి మరో వేదికకు మారిపోతాం. హెచ్‌సీఏ నుంచి గత రెండేళ్లలో మాత్రమే ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం" అని సన్‌రైజర్స్ జనరల్ మేనేజర్ (స్పోర్ట్స్) శ్రీనాథ్ ఈమెయిల్స్‌లో పేర్కొన్నారు.

### విజయవాడ బైపాస్‌కు సీఎం

# పచ్చజెండా

**(మొదటిపేజి తరువాయి)** నాలుగు గ్రిడ్ రోడ్ల వద్ద అండర్‌పాస్‌లు లేని విషయం సీఎం చంద్రబాబు దృష్టికి రావడంతో ఎట్టిపరిస్థితుల్లోనూ అక్కడ అండర్‌పాస్‌లు ఉండాల్సిందేనని ఆయన నిర్ణయించారు. ఈ మేరకు ఆ నాలుగు చోట్ల బైపాస్‌ను కట్‌చేసి, అండర్‌పాస్‌ల నిర్మాణానికి అంచనాలు రూపొందించే పనుల్లో ఇంజినీర్లు ఉన్నారు.

**గడ్కరీతో చర్చించి నిర్ణయం...** తాజాగా సీఎం చంద్రబాబు, కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రి గడ్కరీతో మాట్లాడారు. రాజధాని పనులు వేగంగా జరుగుతున్న వేళ తొలుత బైపాస్ నిర్మాణం పూర్తిచేయాలని, ఆ తర్వాత నాలుగు గ్రిడ్ రోడ్ల వద్ద అండర్‌పాస్‌లు నిర్మించేలా ఇద్దరూ చర్చించి, నిర్ణయంచారు. ఒకవేళ ప్రస్తుతం బైపాస్ ఆపేసి, నాలుగు చోట్ల అండర్‌పాస్‌ల నిర్మాణం పూర్తిచేయాలంటే మరో 15 నెలల సమయం పట్టే అవకాశం ఉండటంతో తొలుత బైపాస్ పూర్తిచేయడానికే సమ్మతించారు. దీంతో ఈ పనులు మరింత వేగంగా సాగనున్నాయి. వర్షాలు మొదలయ్యే లోపు జూన్ ఆఖరుకు బైపాస్ అందుబాటులోకి వచ్చేలా పెండింగ్ పనులు పూర్తిచేస్తామని ఎన్‌హెచ్‌ఏఐ వర్గాలు పేర్కొన్నాయి.

# రాష్ట్రానికి వాన్‌గార్డ్

**దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్‌లో జీసీసీ**

**ఏఐ, డేటా ఎనాలసిస్, మొబైల్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు**

**ఈ ఏడాది చివరినాటికి ప్రారంభం**

**నాలుగేళ్లలో 2,300 ఉద్యోగావకాశాలు**

**హైదరాబాద్:** ప్రపంచంలోని అత్యంత ప్రతిష్ఠాత్మక సంస్థల్లో ఒకటైన వాన్‌గార్డ్ కంపెనీ హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్(జీసీసీ)ను ఏర్పాటు చేయనున్నట్లు



ప్రకటించింది. మన దేశంలో 'వాన్‌గార్డ్' నెలకొల్పే తొలి జీసీసీ ఇదే కావడం విశేషం. ఈ మేరకు కంపెనీ ప్రతినిధి బృందం సోమవారం ఉదయం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో భేటీ అయింది. వాన్‌గార్డ్ సీఈవో సలీం రాంజీ, ఐటీ డివిజన్ సీఐవో, ఎండీ నితిన్ టాండన్, చీఫ్ హెచ్‌ఆర్ ఆఫీసర్ జాన్ కౌచర్, జీసీసీ–వాన్‌గార్డ్ ఇండియా హెడ్ వెంకటేష్ నటరాజన్ నేతృత్వంలో కంపెనీ ప్రతినిధి బృందం ఈ చర్చల్లో పాల్గొంది. ముఖ్యమంత్రితో పాటు సీఎస్ ఎ.శాంతికుమారి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల అనంతరం హైదరాబాద్‌లో ఈ ఏడాది చివరినాటికి జీసీసీ కార్యాలయం ఏర్పాటు నిర్ణయాన్ని ఆ సంస్థ ప్రకటించింది. రాబోయే నాలుగేళ్లలో 2,300 మంది ఉద్యోగులను నియమించుకోవాలని లక్ష్యంగా నిర్ణయించింది. వాన్‌గార్డ్ ప్రపంచంలో పేరొందిన పెట్టుబడి సంస్థ. ప్రపంచవ్యాప్తంగా సుమారు 10 ట్రిలియన్ డాలర్ల విలువైన ఆస్తులను ఈ కంపెనీ నిర్వహిస్తోంది. 50 మిలియన్లకు పైగా పెట్టుబడిదారులకు తమ సేవలు అందిస్తోంది. హైదరాబాద్‌లో వాన్‌గార్డ్ ఏర్పాటుచేసే కేంద్రం 'ఇన్నోవేషన్ హబ్'గా పనిచేయనుంది. హైదరాబాద్‌లో వాన్‌గార్డ్ జీసీసీ ఏర్పాటుకు ముందుకు రావడం ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. "తెలంగాణ రైజింగ్ విజన్‌లో భాగంగా హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి జీసీసీ గమ్యస్థానంగా తీర్చిదిద్దుతున్నాం. వాన్‌గార్డ్ రాకతో ప్రపంచస్థాయిలో హైదరాబాద్ మరింత బలపడుతుంది. మన దేశంలోని ప్రతిభను ఉపయోగించుకోవడానికి, సాంకేతిక నిపుణులకు ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుస్తుంది. ప్రభుత్వం తరఫున కంపెనీకి తగినంత సహకారం అందిస్తాం" అని భరోసా ఇచ్చారు. హైదరాబాద్‌లో వైవిధ్యమైన ప్రతిభతో పాటు.. జీవననాణ్యత, సాంకేతిక నైపుణ్యం, ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణం ఉందని కంపెనీ సీఈవో సలీం రాంజీ అభిప్రాయపడ్డారు. రాష్ట్రప్రభుత్వ సహాయ సహకారాలతో హైదరాబాద్‌ను తమకు అనువైనచోటుగా ఎంచుకున్నామన్నారు. ఏఐ, మొబైల్, క్లౌడ్ టెక్నాలజీల్లో ప్రతిభావంతులైన ఇంజినీర్లకు అవకాశాలు కల్పించనుండడం సంతోషంగా ఉందని రాంజీ తెలిపారు.

# విద్యార్థులకు అలెర్ట్..!

**(మొదటిపేజి తరువాయి)** మార్చి 17 నుంచి 31 వరకు నిర్వహిస్తామని ప్రకటించారు. కానీ, రంజాన్ పండుగ సందర్భంగా సోమవారం సెలవు దినంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో, ఆ రోజు జరగాల్సిన సోషల్ స్టడీస్ పరీక్షను ఏప్రిల్ 1కి వాయిదా వేశారు విద్యాధికారులు. అయితే, మంగళవారం నిర్వహించాల్సిన పరీక్షపై సందేహాలు తలెత్తాయి. సోషల్ మీడియాలో ఈ విషయంపై తీవ్ర చర్చ జరుగుతోంది. దీనికి కారణం ఏపీ సర్కార్ మంగళవారాన్ని ఆప్షనల్ సెలవుగా ప్రకటించడం. పరీక్షల సమయంలో ఆప్షనల్ హాలిడే ఇవ్వడంతో, ఆ రోజు పరీక్ష జరుగుతుందా లేదా అనే అయోమయం విద్యార్థుల్లో నెలకొంది. ఈ నేపథ్యంలో విద్యాశాఖ అధికారులు స్పష్టత ఇచ్చారు. ఆప్షనల్ హాలిడేకు పరీక్షలకు ఎలాంటి సంబంధం లేదని, దాని వల్ల పరీక్ష వాయిదా వేయడంలాంటిది ఏమీ లేదని విద్యార్థులంతా పరీక్షకు హాజరు కావాలని తెలిపారు.

# కోల్‌కతాపై ఘన విజయం..

**పాయింట్ల పట్టికలో బిగ్ షాకిచ్చిన ముంబై..**

**సోమవారం ముంబైలో కోల్‌కతా నైట్ రైడర్స్‌పై ఎనిమిది వికెట్ల తేడాతో విజయం సాధించిన తర్వాత ముంబై ఇండియన్స్ ఐపీఎల్ 2025 లో తన ఖాతాను తెరిచింది. ముంబై ఇండియన్స్ జట్టు మూడు మ్యాచ్‌ల తర్వాత తొలి విజయం సాధించింది. దీంతో ఖాతాలో 2 పాయింట్లతో 6వ స్థానంలో నిలిచింది. ఈ ఓటమితో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు అట్టడుగు స్థానానికి పడిపోయింది.**



మార్చి 31న ముంబై ఇండియన్స్ వర్సెస్ కోల్‌కతా నైట్ రైడర్స్ మ్యాచ్ జరిగిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి, ఐపీఎల్ 2025లో తొలి విజయాన్ని నమోదు చేసింది. దీంతో పాయింట్ల పట్టికలో ఖాతా తెరిచింది. ఈ మ్యాచ్ తర్వాత పాయింట్ల పట్టికలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. అవేంటో ఓసారి చూద్దాం.. సోమవారం ముంబైలో కోల్‌కతా నైట్ రైడర్స్‌పై ఎనిమిది వికెట్ల తేడాతో విజయం సాధించిన తర్వాత ముంబై ఇండియన్స్ ఐపీఎల్ 2025 లో తన ఖాతాను తెరిచింది. ముంబై ఇండియన్స్ జట్టు మూడు మ్యాచ్‌ల తర్వాత తొలి విజయం సాధించింది. దీంతో ఖాతాలో 2 పాయింట్లతో 6వ స్థానంలో నిలిచింది. ఈ ఓటమితో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు అట్టడుగు స్థానానికి పడిపోయింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు రెండు మ్యాచ్‌ల్లో నాలుగు పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

## 'రాజీవ్ యువవికాసం' గడువు 14 వరకు పెంపు


**ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క వెల్లడి**

**హైదరాబాద్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం గడువు ఏప్రిల్ 14 వరకు పొడిగించినట్లు డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ నుంచి గ్రౌండింగ్ వరకు నిరుద్యోగ యువతకు ఇబ్బందులు లేకుండా సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రగతిభవన్ నుంచి సీఎస్ శాంతికుమారి, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. "ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ నిరుద్యోగ యువత సొంతకాళ్లపై నిలబడాలన్న ఆశయంతో ఈ పథకాన్ని చేపట్టాం. మండల పరిషత్, పురపాలక కార్యాలయాల్లో దరఖాస్తులు అందుబాటులో పెట్టాలి. అభ్యర్థులు అక్కడే దరఖాస్తు చేసుకునేలా ఏర్పాట్లు చేయాలి. అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి" అని పేర్కొన్నారు.

### వేసవిలో చర్మాన్ని తాజాగా ఉంచేందుకు ఈ టిప్స్

# ఫాలో అవ్వండి..! మిస్సవ్వకండి..!

**చెమట, దురద, ఎరుపు కారణంగా చాలా మంది వేసవిలో చర్మ సమస్యలు ఎదుర్కొంటారు. ఈ సమస్యల నుంచి ఉపశమనం పొందడానికి స్నానం చేసే ముందు కొన్ని సహజ పదార్థాలను నీటిలో కలపడం వల్ల ఉపయోగకరంగా ఉంటుంది. ఆ పదార్థాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.**



వేసవిలో శరీరాన్ని తేమతో ఉంచడం ముఖ్యం. అందుకే ఎక్కువ ద్రవాలను తీసుకోవాలి. అలాగే వేడి వల్ల తలెత్తే అసౌకర్యాన్ని తగ్గించడానికి చల్లటి నీటితో స్నానం చేయడం మంచిది. సాధారణ నీటితో కాకుండా.. కొన్ని సహజ పదార్థాలతో స్నానం చేస్తే చర్మ ఆరోగ్యానికి మంచిది. ఇది రక్త ప్రసరణ మెరుగుపరచడమే కాకుండా.. ఒత్తిడిని తగ్గించి మెరుగైన నిద్రకు సహాయపడుతుంది. శరీర నొప్పులను తగ్గించేందుకు అల్లం రసం ఉపయోగపడుతుంది. ఒక బకెట్ నీటిలో కొద్దిగా అల్లం పొడి లేదా అర కప్పు అల్లం రసాన్ని కలిపి స్నానం చేయాలి. ఇది చెమట వాసనను కూడా తగ్గిస్తుంది. చర్మాన్ని పొడిబారకుండా ఉంచేందుకు ఆలివ్ నూనె ఉపయోగించాలి. ఇది తేమను కాపాడి చర్మాన్ని మెరుగు పరుస్తుంది. మొటిమలు ఉన్నవారు వైద్యుల సలహాతో ఆలివ్ నూనె ఉపయోగించాలి. వేప నీటితో స్నానం చేయడం వల్ల చర్మ సమస్యలు తగ్గుతాయి. కొన్ని వేప ఆకులను నీటిలో మరిగించి, ఆ నీటిని చల్లారిన తర్వాత స్నానానికి ఉపయోగించాలి. శరీరాన్ని చల్లగా ఉంచి మంచి సువాసన రావడానికి రోజ్ వాటర్ ఉపయోగపడుతుంది. 4–5 గులాబీ రేకులను మరిగించి ఆ నీటిని స్నానానికి ఉపయోగించాలి. లావెండర్ ఆయిల్ ఒత్తిడిని తగ్గించి చెమట వాసనను దూరం చేస్తుంది. కొన్ని చుక్కలు లావెండర్ ఆయిల్ నీటిలో వేసి స్నానం చేయాలి. పసుపు శరీరాన్ని శుభ్రం చేయడంలో సహాయపడుతుంది. కొద్దిగా పసుపును గోరువెచ్చని నీటిలో కలిపి స్నానం చేయాలి. గంధపు నీరు ఒత్తిడిని తగ్గించి మనస్సును ప్రశాంతంగా ఉంచుతుంది. కొద్దిగా గంధపు పొడిని లేదా గంధపు నూనెను నీటిలో కలిపి స్నానం చేయాలి. తులసి ఆకులు శరీరాన్ని శుద్ధి చేయడంతో పాటు మానసిక ప్రశాంతతను పెంచుతాయి. కొన్ని తులసి ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీటితో స్నానం చేయాలి. ఇలాంటి సహజ పదార్థాలను వేసవి స్నానాలలో ఉపయోగించి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుకోండి.

### కాపు కాసి ఓ వాహనాన్ని

# ఆపిన పోలీసులు..

**లోపల కనిపించినవి చూసి షాక్**

**దేశ రాజధాని ఢిల్లీలో డ్రగ్స్‌పై వేట కొనసాగుతోంది. ఢిల్లీ పోలీసులు, ఎన్‌సీబీ అధికారుల సంయుక్త ఆపరేషన్‌లో 27కోట్ల డ్రగ్స్ పట్టుబడడం కలకలం రేపింది. %చీజదీ%, ఢిల్లీ పోలీసులు సంయుక్తంగా ఆపరేషన్ పెద్ద ఎత్తున డ్రగ్స్ బాగోతం బట్టబయలు అయింది. ఫుల్ డీటేల్స్ తెలుసుకుందాం పదండి....**

ఢిల్లీలో మరోసారి భారీగా డ్రగ్స్? పట్టుబడ్డాయి. నార్కోటిక్స్? కంట్రోల్? బ్యూరో, ఢిల్లీ పోలీసులు చేపట్టిన ఆపరేషన్‌లో 27 కోట్ల విలువైన డ్రగ్స్? గుట్టురట్టు అయింది.



ఐదుగురు సభ్యుల డ్రగ్స్? ముఠాను అరెస్ట్? చేశారు. ఢిల్లీలోని ఛతర్‌పూర్ ఏరియాలో మెథాంఫెటమైన్ మార్పిడి జరగుతుందనే సమాచారంతో %చీజదీ%, ఢిల్లీ పోలీసులు సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టారు. దానిలో భాగంగా.. కొందరు అనుమానితులపై నిఘా పెట్టడంతో గుట్టురట్టయింది. 10కోట్ల విలువైన 5కిలోల హై క్వాలిటీ క్రిస్టల్ మెథాంఫెటమైన్‌ను తీసుకెళ్తున్న వాహనం పట్టుబడింది. ఐదుగురు డ్రగ్ పెడ్లర్స్‌ను అరెస్ట్ చేయగా వారిలో నలుగురు ఆఫ్రికన్స్ ఉన్నారు. వీరిని నైజీరియన్ ఫ్యామిలీగా గుర్తించారు ఢిల్లీ పోలీసులు. పట్టుబడ్డ నిందితులు ఇచ్చిన సమాచారం, టెక్నికల్ ఆధారాలతో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఢిల్లీలోని తిలక్‌నగర్‌లో ఓ ఆఫ్రికన్ వ్యక్తి ఇంటిలో తనిఖీలు చేశారు. దాంతో.. కిచెన్ సుమారు 16 కోట్ల 40లక్షల విలువైన 1.1 కిలోల క్రిస్టల్ మెథాంఫెటమైన్, 4.1 కిలోల ఆఫ్ఘాన్ హెరాయిన్, టాబ్లెట్స్ రూపంలో ఉన్న 5.7 కిలోల MDMA పట్టుబడడంతో ఢిల్లీ పోలీసులు షాకయ్యారు. ఆ తర్వాత.. గ్రేటర్ నోయిడాలోని ఓ ఇంటిలోనూ సోదాలు చేయడంతో 389గ్రాముల హెరాయిన్, 26గ్రాముల కొకైన్‌ను స్వాధీనమైంది. అయితే.. ఆఫ్రికన్ పెడ్లర్ ఢిల్లీలో ఓ ఇంటిని అద్దెకు తీసుకుని ఈ డ్రగ్స్ దందా నడుపుతున్నట్లు గుర్తించారు. ఇక్కడి నుంచే అనేక ప్రాంతాలకు డ్రగ్స్ అక్రమ రవాణా జరుగుతున్నట్లు తేల్చారు. ఇక.. డ్రగ్స్ గ్యాంగ్ గుట్టురట్టు చేసిన NCB, ఢిల్లీ పోలీసులను కేంద్ర హోంమంత్రి అమిత్ షా అభినందించారు. ఢిల్లీలో డ్రగ్స్‌పై వేట కొనసాగుతుందని స్పష్టం చేశారు. మోదీ సర్కార్ డ్రగ్స్ వ్యతిరేకంగా పనిచేస్తుందని చెప్పడానికి NCB, ఢిల్లీ పోలీసుల ఆపరేషనే నిదర్శనం అన్నారు అమిత్ షా.

### "ఆర్థిక వనరుల సమీకరణ కోసం పర్యావరణాన్ని

# నాశనం చేయడం భావ్యం కాదు"

హైదరాబాద్ కంచా గ్రామం, గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూములు వేలం వేయాలని రేవంత్ రెడ్డి సర్కార్ తీసుకున్న నిర్ణయించడంపై కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి సోషల్ మీడియా వేదికగా స్పందించారు.



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్లక్ష్య చర్యను తాను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. పర్యావరణ విధ్వంసాన్ని వెంటనే ఆపాలని రేవంత్ ప్రభుత్వానికి ఆయన సూచించారు. హైదరాబాద్ పర్యావరణానికి ఎంతో తోడ్పాటును అందిస్తున్న ఈ ప్రదేశాలను రక్షించాలని సీఎం రేవంత్ రెడ్డిని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కోరారు. ఈ 400 ఎకరాల భూమిని వేలం వేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కరెక్ట్ కాదని ఆయన తన అభిప్రాయాన్ని వెల్లిబుచ్చారు. జీవవైవిధ్యాన్ని నాశనం చేయడం దారుణమని ఆయన పేర్కొన్నారు. నిధుల సమీకరణ కోసం ఈ తరహా చర్యలు చేపట్టడం ఏంటని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. ఈ నిర్ణయం అమలు అయితే గొప్ప వృక్షజాలంతోపాటు జంతుజాలం తుడిచిపెట్టుకు పోవడం ఖాయమన్నారు. ప్రతిపక్షాల గొంతు నొక్కడం..విద్యార్థులను అణచివేయడం.. చెట్లను నరికివేయడంతోపాటు పచ్చదనం, జీవవైవిధ్యాన్ని నాశనం చేయడం దారుణమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం వేలం వేయాలని నిర్ణయం తీసుకున్న ఈ 400 ఎకరాల భూమికి ఆనుకుని జీవవైవిధ్యానికి నెలవైన అనేక వృక్షజాలం, జంతుజాలం, సరస్సులు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ప్రాంత జీవవైవిధ్యాన్ని నాశనం చేస్తున్నప్పుడు.. జాతీయ పక్షులైన నెమళ్ల వేస్తోన్న కేకలు వినడం హృదయ విదారకంగా ఉందన్నారు. హెచ్.సీ.యూ వంటి ఎంతో పేరున్న విద్యా సంస్థలను ఆక్రమించుకోవాలనే ఆలోచనను కిషన్ రెడ్డి ఖండించారు. విద్యార్థుల గొంతులను నొక్కడం భావ్యం కాదన్నారు. ఇప్పటికే ఇదే అంశంపై సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి కొద్దిరోజులు క్రితం లేఖ రాశారు. 400 ఎకరాల ప్రభుత్వ భూముల వేలం ప్రక్రియను వెంటనే నిలిపేయాలని ఆ లేఖ కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు.

# కార్యకర్తల సంక్షేమానికే తొలి ప్రాధాన్యం

ఒక్కరికీ న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. మే నెలలో కడపలో మహానాడు ఉంటుందని వెల్లడించారు. సమావేశంలో కార్యకర్తలు పలు సమస్యలను లోకేశ్ దృష్టికి తీసుకొచ్చారు. 'నునపర్తిలో గ్రామకంఠం భూమిని కాపాడినందుకు 18 మంది తెదేపా నాయకులపై అచ్యుతాపురం పోలీసులు కేసులు పెట్టారు. వైకాపా సర్పంచులతో పాటు కొందరు వైకాపా వారు తెదేపా సభ్యత్వం తీసుకొని అధికారం చెలాయిస్తున్నారు. తెదేపాకు కంచుకోట అయిన ఎలమంచిలిని పొత్తులో భాగంగా జనసేనకు ఇచ్చినా ఐక్యంగా పనిచేసి గెలిపించాం. అయితే, ఎమ్మెల్యే దగ్గరకు వెళ్లి సమస్యలు చెప్పినా పట్టించుకోవడం లేద'న్నారు. తెదేపా సర్పంచులకు సైతం ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని లోకేశ్ దృష్టికి తీసుకెళ్లారు.



**కార్యక్రమానికి హాజరైన కూటమి నేతలు, కార్యకర్తలు..** చివర్లో లోకేశ్ మాట్లాడుతూ 'అంతర్గతంగా అభిప్రాయభేదాలున్నా కలిసికట్టుగా పని చేయాలి. ఇతర పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలు ఉన్నచోట తెదేపా కార్యకర్తలకు కొన్ని ఇబ్బందులున్నాయి. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రులు చొరవ తీసుకొని ఎమ్మెల్యేలతో సర్దుబాటు చేయాలి' అని సూచించారు. ఈ జిల్లాకు సంబంధించి ఇన్‌ఛార్జి మంత్రి కొల్లు రవీంద్ర నెలకు రెండుసార్లు కార్యకర్తలతో సమావేశం కావాలని చెప్పారు. చట్ట పరిధిలో ఉండే పనుల కోసం కార్యకర్తలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్తే, పనులు చేయాల్సిందేనని లోకేశ్ స్పష్టం చేశారు. తెదేపా వారిపై నమోదైన కేసులను తొలగించే బాధ్యతను హోంమంత్రి అనిత చూస్తారన్నారు. తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, శాసనసభ సభాపతి అయ్యన్నపాత్రుడు, మంత్రులు అనిత, కొల్లు రవీంద్ర, ఎంపీ సీఎం రమేశ్, ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్, తెదేపా జిల్లా అధ్యక్షుడు తాతయ్యబాబు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి ప్రగడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కృష్ణ మూర్తికి ఉగాది పురస్కారం

**పార్వతీపురం మార్చి 31 సూర్య న్యూస్ :** కొమిరి కృష్ణ మూర్తికి ఉగాది పురస్కారం లభించింది. ఆదివారం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ ఆధ్వర్యంలో జరిగే





ఉగాది ఉత్సవాలులో భాగంగా పలువురికి ఉగాది పురస్కారాలు లభించాయి. అందులో భాగంగా పార్వతిపురం మన్యం జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ , జిల్లా ఎస్పీ ఎ.స్ మాధ వరెడ్డి లు పార్వ తిపురం టౌన్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న కొమిరి కృష్ణమూర్తి కి తాను పేదల పట్ల కనబరుస్తున్న ఉదార తను గుర్తించి ఉగాది పరిష్కారం అందించి సన్మానించారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తికి పలువురు అభినందించారు. ఇటీవలే ఆయన చేస్తున్న సేవలకు సేవ స్వర్ణ నంది ఉగాది జాతీయస్థాయి పురస్కారం లభించిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో జేసి శోబిక,ఏఎస్పి అంకిత సురాన , డీ ఆర్వో కె. హేమలత , తదితరులు పాల్గొన్నారు.

### మైనారిటీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన

# వైయస్సార్సీపీ నాయకులు

**హిందూపురం మార్చి 31సూర్య న్యూస్:** పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా పట్టణంలోని ముతవల్లి ఖలీం సాబ్, మున్సిపల్ వైస్ చైర్మన్ జబిఉల్లా, వైసిపి సీనియర్






నాయకులు నింకంపల్లి టీ టీ కే మన్సూర్ ఖాన్, ముతవల్లి హుమయున్ బాషా తదితరులను వారి నివాసాలకు వెళ్ళి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియ జేసిన వైసిపి నాయకులు గుడ్డంపల్లి వేణు రెడ్డి ఈ సందర్భంగా వేణు రెడ్డి మాట్లాడుతూ, నెల రోజుల పాటు చేసిన కఠోర ఉపవాస దీక్షలు ఫలించి, ఆ అల్లా మీకు,మీ కుటుంబసభ్యులకు ఆయు రారోగ్యాలను, అష్టైశ్వర్యాలను ప్రసాదించి, ముస్లిం సోదరులు కోరుకున్న కోరికలన్నీ నెరవేర్చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ విభాగం అధ్యక్షులు చాంద్ బాషా, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు మహేష్ గౌడ్, ఎంపీపీ పురుషోత్తం రెడ్డి, జిల్లా కార్యదర్శి మానేసముద్రం దిలీప్, ముదిరెడ్డిపల్లి చంద్రశేఖర్ రెడ్డి, రహమతుల్లా, శబరీష్ రెడ్డి, కురుబ శ్రీనాథ్, మీడియా కో–ఆర్డినేటర్ ప్రణయ్ రెడ్డి తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# రాయచోటిలో ఘనంగా రంజన్ వేడుకలు

**రామపురం మార్చి 31 సూర్య న్యూస్:** రాయచోటిలో రంజాన్ ముగింపు వేడుకలు ముస్లిం మైనార్టీలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని హజరత్ జమాలుల్ల ఈద్గాలో ఈద్




ఉల్ ఫితర్ ప్రార్ధనలకు గౌరవ ప్రెసిడెంట్ బేపారి బషీర్ ఖాన్ ఆధ్వర్యంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బేపారి మహమ్మద్ ఖాన్ కమిటీ సభ్యులు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈదుగాలో జరిగే ప్రార్థనలకు ముస్లిం సోదరులు ఉదయమే భారీగా చేరుకున్నారు. మత గురువు సర్కాజి సర్ఫుద్దీన్ ఆధ్వర్యంలో ఈద్ ఉల్ ఫితర్ నిర్వహించారు. ఈ ప్రార్థనలో వైఎస్ఆర్సిపి మైనార్టీ నేతలతో కలిసి వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ప్రార్థనలు అనంతరం ముస్లిం సోదరులను ఆత్మీయంగా ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. గడికోట శ్రీకాంత్ రెడ్డి, అదే విధంగా గౌరవ వర్కింగ్ ప్రెసిడెంట్ వ్యాపారి బషీర్ ఖాన్ కలిసి వారి ఆరోగ్య స్థితి గతులను అడిగి తెలుసుకుని వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు గడికోట శ్రీకాంత్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లింలు నెలరోజుల పాటు ఉపవాసదీక్షలు చేయడం గొప్ప విషయమని కొనియాడారు. స్నేహం, కరుణ, క్షమ, క్రమశిక్షణ, దయాగుణాలకు ప్రతీకగా నిలిచే రంజాన్ పర్వదినం మానవాళిని ఆదర్శంతంగా తీర్చిదిద్దబడుతోందని అన్నారు. ఆ భగవంతుడి ఆశీస్సులతో ప్రజలందరు సంతోషకంగా గడపాలని ఆకాంక్షించారు.

### అంగరంగ వైభవంగా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో

# ఉగాది పండుగ వేడుకలు

**బూర్గంపాడు మార్చి 31 సూర్య న్యూస్:** ఉగాది పచ్చడిలో షడ్రుచులు ఏ విధంగా ఉంటాయో మనిషి జీవితంలో కూడా అదే విధంగా అన్ని రకాల కష్టాలు సుఖాలు



ఉంటాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక లో ప్రెస్ క్లబ్ ఆఫ్ మన బూర్గంపాడు వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో విశ్వాసం నామ సంవత్సర ఉగాది పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు ఈ సంద ర్భంగా ముఖ్యఅతిథిగా పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు గారు ముఖ్యఅతిథిగా జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ పత్రాలు మిఠాయి పట్నాలు అందజేసి అందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తాను కూడా జర్నలిస్టుగా పనిచేసినట్టు జర్నలిస్టు కష్టసుఖాలు తెలిసినవి పినపాక నియోజకవర్గం లో అందరికీ ఇండ్ల స్థలాలు మంజూరు చేయటానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ ఉగాది సందర్భంగా అందరికీ సుఖ సంతోషాలు కలగాలని సీతారామచంద్ర స్వామి వారి ఆశీస్సులు ఉండాలని పేర్కొన్నారు నియోజకవర్గ అభివృద్ధితో పాటు బూర్గంపాడు మండలాన్ని అభివృద్ధి చేయడానికి తాను కట్టుబడి ఉన్నట్లుగా రాబోయే రోజుల్లో అభివృద్ధి ఇంకా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంగువ రమేష్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి బాదం రమేష్ రెడ్డి, వారాల వేణు దుర్గంపూడి కృష్ణారెడ్డి, భజన సతీష్, చల్ల వెంకట్ నారాయణ, మదనపు ఎస్సై నాగబిక్షం,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో ఈద్–ఉల్–ఫితర్ రంజాన్ వేడుకలు

**గుంతకల్లు మార్చి 31 సూర్య న్యూస్ :** భారత దేశ వ్యాప్తంగా ముస్లింలు ఈద్ వేడుకలు (%జుఱఱ%) ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్నారు. ఈ పర్వదినాన ఉదయం నుంచి మసీదులలో సందడి వాతావరణం నెలకొంది. ముస్లింలు ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకుంటూ, వేడుకలలో పాల్గొన్నారు. నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్ష విరమించి మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దేశవ్యాప్తంగా ముస్లింలు పవిత్ర రంజాన్ మాసాన్ని ఎంతో భక్తి శ్రద్ధలతో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈద్ పర్వదినమైన ముస్లింలు కొత్త దుస్తులు ధరించి, వివిధ రకాల ఆహార పదార్థాలతో బంధువులు, స్నేహితులతో విందు వినోదాల్లో పాలు పంచుకుంటున్నారు. ఇస్లామిక్ క్యాలెండర్ ఆధారంగా షవ్వాల్ నెల ప్రారంభమైన వేళ దేశమంతటా ముస్లింలు రంజాన్ పండుగను జరుపుకుంటారు. గత నెల 2వ తేదీ నుంచి ముస్లింలు ఉపవాస దీక్షలు పాటించారు. ఆదివారంతో ఉపవాస దీక్షలు ముగియడంతో పవిత్రమాసాన్ని ముగించుకొని రంజాన్ ఈద్ జరుపుకుంటున్నారు. గుంతకల్లు మండలం పాత కొత్తచెరువు గ్రామంలో ముస్లింలు ముష్కిన్



షా వలి దర్గా మైదానం లో చుట్టుపక్కల గ్రామాల నుంచి ముస్లిం సోదరులు నమాజుకు హాజరై భక్తిశ్రద్ధలతో నమాజులు చదువుకొని ముష్కిన్ షా వలి తాత దీవెనలు అందుకుని పవిత్రమాసాన్ని ముగించుకొని రంజాన్ ఈద్ ను జరుపుకున్నారు. ఈ పండుగ మన సమాజంలో ఆశ, సామరస్యం, దయ మొదలైన గుణాల స్ఫూర్తిని పెంపొందించాలనీ,మీరు చేసే అన్ని మంచి ప్రయత్నాలలో



విజయం దక్కాలని చిప్పగిరి బం బం స్వామి దర్గా పీఠాధిపతులు సయ్యద్ రియాజ్ భాష ఖాద్రి ,సయ్యద్ నయీం ఖాద్రి, సయ్యద్ సీబిగుతుల్లా ఖాద్రి లు అల్లాహ్ నీ వేడుకుంటూ అందరికీ అల్లాహ్ దీవెనలు వుండాలని కోరుకుంటూ ఈద్ ముబారక్ అని ఆకాంక్షించారు.

## అమ్మ వారిని దర్శించుకున్న కర్ణాటక హై కోర్ట్ జడ్జి




**చౌడేపల్లి మార్చి 31 సూర్య న్యూస్:** మండలం లోని దిగువపల్లి గ్రామములో ప్రముఖ శక్తి క్షేత్రంగా విరాజిల్లుతున్న, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానమునకు వ తేదీన కర్ణాటక రాష్ట్ర హై కోర్టు జడ్జి రోజాక్షి కుటుంబ సమేతముగా శ్రీ అమ్మవారి దర్శనార్థము విచ్చేసినారు. వీరికి దేవస్థాన ఉప కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి ఏకాంబరం శ్రీ అమ్మవారి దర్శన భాగ్యము కలుగజేసి వీరికి తీర్థ ప్రసాదములు అందజేసి సత్కరించినారు. ఈ కార్యక్రమములో దేవస్థాన అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

### ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన

# మునిసిపల్ చైర్ పర్సన్

**హిందూపురం మార్చి31 సూర్య న్యూస్** స్థానిక పురపాలక సంఘం పరిధిలోని ఆల్ హిలాల్ ఈద్ దర్గా మరియు రహమత్ పురం ఈద్గా నందు ముస్లిం సోదరులు నిర్వహించిన






ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్న మునిసిపల్ చైర్ పర్సన్ ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు చేస్తూ, ఖురాన్ పఠనం, ప్రార్థనలతో ఈ రంజాన్ మాసం పూర్తి చేసుకొన్న ముస్లిం సోదరులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపినారు. రంజాన్ మాసం పూర్తిగా క్రమశిక్షణ తో కుడుకున్నదని మితాహారం ఉపవాసం శారీరిక మానసిక రుగ్మతుల తొలగించే అద్భుతమైనటువంటి ఆధ్యాత్మిక జీవన విధానమని పేర్కొన్నారు. రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు అవలంబిస్తే విధానాలు దానగుణం దయాగుణం సమాజంలో మార్పులకు అద్దం పడుతుందని తెలియజేశారు అందరికీ ఆ దేవుడు ఆయుర ఆరోగ్యాలు ప్రసాదించి, మీరు అనుకొన్న అన్ని పనులను నెరవేర్చాలని మనసార కొరుకుంటున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సత్య సాయి జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట ఆంజినప్ప, మాజీ టీడీపీ పట్టణ అధ్యక్షుడు అమర్ నాథ్, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు శివశంకర్, టీడీపి నాయకులు మరియు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## మంచాలమ్మ ఆశీస్సులు ప్రజలందరికీ కలగాలి

### గంగనేరు మంచాలమ్మ జాతర సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీకాంత్ రెడ్డి

**రామాపురం మార్చి 31 సూర్య న్యూస్ :** మంచాలమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరికీ కలగాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి



ఆకాంక్షించారు. రామాపురం మండలం రాచపల్లె గ్రామం గంగనేరు లోమంచాలమ్మ జాతర సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతరకు విచ్చేసిన శ్రీకాంత్ రెడ్డి కి గ్రామస్తులు ఆత్మీయ స్వాగతాలు పలికి,వారి చేత ప్రత్యేక పూజలు గావింపచేసి తీర్థ ప్రసాదాలు అందించి సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి దయతో వర్షాలు సంవృద్ధిగా కురిసి రైతులు,ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నారు.

### ఎమ్మార్పీఎస్ నాయకుని మృతి

# తీరని లోటు

### వారి కుటుంబానికి ఎమ్మార్పీ ఎస్ అండగా ఉంటుంది

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేవేల్ స్వామిదాస్ మాదిగ

**రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 31 సూర్య న్యూస్** అనంతపురం జిల్లా గుంతకల్లు మండలం నాగసముద్రం గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ మాదిగ దండోరా ఉద్యమంలో





గుంతకల్ మండల ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన నాగ సముద్రం నాగేంద్ర ఆకస్మికంగా గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమని ఎమ్మార్పీఎస్ కు తీరని లోటని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేవెల్ స్వామిదాస్ మాదిగ పేర్కొన్నారు. ఆదివారం నాగసముద్రం నాగేంద్ర మరణ వార్త విని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేవెల్ స్వామిదాస్ మాదిగ ,నాగసముద్రం నాగేంద్ర గారి గృహానికి వెళ్లి వారి భౌతిక గాయానికి నివాళులర్పించడం జరిగింది. వారి మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలియజేసినారు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేవెల్ స్వామిదాస్ మాదిగ మాట్లాడుతూ నాగసముద్రం నాగేంద్ర మృతి వారి కుటుంబానికి, మాదిగ దండోరా సంఘానికి ఆయన లేని లోటు తీరనిది అంటూ,, ఎస్సీ వర్గీకరణ కోసం గుంతకల్ మండలంలో అన్ని గ్రామాలు తిరుగుతూ మాదిగ దండోరా సంఘమును బలోపేతం చేస్తూ ఎంఆర్పిఎస్ కు వర్గీకరణకు తనవంతు చురుకైన పాత్ర పోషించి మండలంలో గుర్తింపు తెచ్చుకున్న మండల ప్రధాన కార్యదర్శి నాగసముద్రం నాగేంద్ర ఆయన చేసిన సేవలు కు మాదిగ జాతి తరపున ఉద్యమ నమస్కారములు తెలుపుతూ, నాగసముద్రం నాగేంద్ర కుటుంబానికి ఎమ్మార్పీఎస్ మాదిగ దండోరా సంఘము అండగా ఉంటుందని, అతి చిన్న వయసులో మృతి చెందిన నాగసముద్రం నాగేంద్ర కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకొని కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని కూటమి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేయుచున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఉరవకొండ తాలూకా చాబాల గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్ మాదిగ , గుంతకల్ మండల ఉపాధ్యక్షులు జయరాం మాదిగ , వై. టీ.. చెరువు శ్రీరాములు మాదిగ , వైటీ చెరువు స్టోర్ డీలర్ చెన్నప్ప మాదిగ ఎన్ వెంకటం పల్లి ఓబులపతి మాదిగ , నాగసముద్రం గ్రామ కమిటీ నాయకులు నాగేష్ మాదిగ దేవేంద్ర మాదిగ లాలప్ప మాదిగ, పక్కిరప్ప మాదిగ ఆంజనేయులు మాదిగ సూర్యనారాయణ మాదిగ తపిలే లాలెప్ప మాదిగ మల్లికార్జున మాదిగ గ్రామ ప్రజలు నాగసముద్రం నాగేంద్ర మృతికి నివాళులు జోహార్లు అర్పించారు. అమర హై నాగసముద్రం నాగేంద్ర మాదిగ అమర హై జై మాదిగ జై జై మాదిగ అంటూ నినాదాలు చేస్తూ భూస్థాపన అంత్యక్రియల కార్యక్రమం లో పాల్గొన్నారు.

## దాతల సహకారంతో భక్తులకు చల్లటి మజ్జిగ వాటర్ బాటిల్స్ పంపిణీ


**మహానంది మార్చి 31 సూర్య న్యూస్** ప్రముఖ శైవ క్షేత్రమైన మహానంది పుణ్యక్షేత్రంలో ఉగాది పండుగను పురస్కరించుకొని క్షేత్రానికి వచ్చే కర్ణాటక, మహారాష్ట్ర భక్తుల సౌకర్యార్థం ఆలయ కార్యనిర్వాహణాధికారి




ఆధ్వర్యంలో దాతల సహకారంతో చల్లటి మజ్జిగ, వాటర్ బాటిల్స్ ఉచిత దర్శనం క్యూలైన్స్ మరియు దర్శనం అనంతరం బయటకు వెళ్ళు మార్గంలో ఏర్పాటు చేసారు. మజ్జిగ వితరణకు సహకరించిన దాత కల్లూరి రామలింగా రెడ్డి, నంద్యాల, వాటర్ బాటిల్స్ కు సహకరించిన దాత ఎన్ సి మోహన్ రెడ్డి(ప్రెసిడెంట్, రోటరీ క్లబ్), బాలకృష్ణ ( సెక్రటరీ రోటరీ క్లబ్), శివరామకృష్ణ (వీరభద్ర సప్లేర్స్) కోయలకుంట్ల మరియు మహానంది దేవస్థానం అర్చకులు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ మధు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సహాయ గుణం ఉన్న వారే... అల్లాహ్ కు ఇష్టమైన వారు


**రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి31 సూర్య న్యూస్** పేదలకు సహాయం చేసే వారంటే అల్లాహ్ కు అమితమైన ఇష్టమని



సయ్యద్ షా వంశీయులు సయ్యద్ అర్షద్ ఖాదిరి అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా బాగ్దాది రహమతుల్లా సయ్యద్ షా సుల్తాన్ మొహిద్దీన్ ఖాదిరి దర్గా వద్ద ఉన్న ఈద్గాలో ఆయన ముస్లింలను ఉద్దేశించి సోమవారం ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లాహ్ ఇచ్చిన సంపదలో కొంత భాగాన్ని పేదల కోసం ఖర్చు పెట్టాలని



ఆయన కోరారు. పేదల ఆకలి విలువ తెలియాలని అల్లాహ్ రోజాను ప్రసాదించాలని ఆయన వివరించారు. ఖురాన్, నమాజ్, రోజా, ఫిత్రా, జకాత్ అల్లాహ్ ముస్లిం లకు ఇచ్చిన వరమన్నారు. రంజాన్ నమాజ్ అనంతరం సత్తార్ హాజీ ఖాదిరి, భంభం సాహెబ్ దర్గాలు, బాబా ఫక్రుద్దీన్ మకాన్ లో సలాంలు, ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



సయ్యద్ షా వంశీయులు డాక్టర్ సయ్యద్ అరిఫుద్దీన్ ఖాదిరి, మండల కో ఆప్షన్ సభ్యుడు ముట్టాల్ సర్వర్ ఖాన్, ముల్లా పెద్ద సత్తార్ వలి, గుడ్డం టిప్పు సుల్తాన్, అంగిడి ఉసేని, రాంపేట శర్మస్ వలి, ఎం లాలప్ప తదితరులు పాల్గొన్నారు.

సూర్య
మంగళవారం 01 ఏప్రిల్, 2025

## లక్షలాదిమంది కన్నడియులతో
# కిటకిట లాడిన మహానంది

**మహానంది మార్చి 31 సూర్య న్యూస్** ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలో ఉగాది పండుగ సందర్భంగా లక్షలాదిమంది కన్నడియులతో కిటకిట



లాడిన మహానంది పుణ్యక్షేత్రం. ఉగాది పండుగ సందర్భంగా ఆదివారం ఉదయం నుంచి సోమవారం రాత్రి వరకు కర్ణాటక భక్తులకు నిరంత దర్శనం ఏర్పాటు చేశారు అధికారులు. సోమవారం ఉదయం శ్రీ గంగా కామేశ్వరి సహిత మహానందిశ్వర స్వామికి ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో స్వామి అమ్మవార్లకు వేద పండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గ్రామోత్సవ కార్యక్రమం నిర్వహించారు. గ్రామోత్సవ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కర్ణాటక భక్తులు కు ఆకలి తీర్చేందుకు అన్నదాన సూత్రాలు భక్తులు ఏర్పాటు చేశారు. తిమ్మాపురం గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ హై స్కూల్ 2004 2005 బ్యాచ్ బుక్కాపురం గ్రామం వద్ద కర్ణాటక భక్తులకు మజ్జిగ వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షులు మా రెడ్డి రామయ్య మాట్లాడుతూ భక్తులకు సేవ చేయడం మా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఉగాది పండుగ సందర్భంగా కర్ణాటక భక్తుల కోసం మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## 127 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించిన
# మణుగూరు ఏరియా

**ఏరియా జియం దుర్గం రామచందర్**

**మణుగూరు మార్చి 31 సూర్య న్యూస్:** మార్చి నెలలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 11.68 లక్షల టన్నులకు గాను 14.85 లక్షల టన్నుల బొగ్గుఉత్పత్తి సాధించడమైనదని, అంటే




127 శాతం ఉత్పత్తి సాధించడం జరిగిందని ఏరియా జియం దుర్గం రామచందర్ అన్నారు. సోమవారం జియం కార్యాలయంలోని సమావేశపు హాల్లో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 01 ఏప్రిల్, 2024 నుండి 31 మార్చి, 2025వరకు ప్రోగ్రెస్సివ్ బొగ్గు ఉత్పత్తి 127,60 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 127.00 లక్షల టన్నుల సాధించడం జరిగిందని తెలిపారు. అంటే 100 శాతం సాధించడం జరిగిందన్నారు. మార్చి నెలలో మణుగూరు ఏరియా 14.57 లక్షల టన్నులను రవాణా చేశామన్నారు. 01 ఏప్రిల్, 2024 నుండి 31మార్చి 2025 వరకు ప్రొగ్రెస్సివ్ గా 120.78 లక్షల టన్నులు రవాణా చేయడం జరిగిందన్నారు. మార్చి నెలలో ఓవర్ బర్డన్ మన డిపార్ట్ మెంటల్ గా 15.50 లక్షల క్యూబిక్ మీటర్లకు లక్ష్యానికి గాను 106 శాతంలో 16.47లక్షల క్యూబిక్ మీటర్లు తీయటం జరిగిందన్నారు. 31 ఏప్రిల్, 2024 నుండి 31 మార్చి 2025 సరకు 143.50 లక్షల క్యూబిక్ మీటర్ల తీయడం జరిగిందన్నారు. ఇది 84% శాతం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వో టు జియం డి శ్యామ్ సుందర్, ఏరియా ఇంజనీర్ ఆర్ శ్రీనివాస్, ఏజెంట్ కొండాపురం వీరభద్రరావు, ప్రాజెక్ట్ అధికారి పికేఓసి టి. లక్ష్మీపతి గౌడ్, ప్రాజెక్టు అధికారి మణుగూరు ఓసి శ్రీనివాస చారి, డిజిఎం(పర్సనల్) ఎస్ రమేశ్, డిజిఎం (ఐఈడి) కె వెంకటరావు, డిజిఎం(ఎఫ్అండ్ఏ) ఎం. అనురాధా, డా. శేషగిరి, డిజిఎం(కేసిహెచ్పి) మధన్ నాయక్, డిజిఎం(పర్చేస్) శ్రీనివాస మూర్తి, ప్రాజెక్ట్ ఇంజినీర్ పికేఓసి వీరభద్రుడు, మేనేజర్ మణుగూరు ఓసి బైరెడ్డి వెంకటేశ్వర్లు, ఏరియా సెక్యూరిటీ అధికారి కె శ్రీనివాస్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకం
# దళారులను నమ్మొద్దు

**ఎంపీడీఓ తేళ్ళూరి శ్రీనివాసరావు**

**మణుగూరు మార్చి 31 సూర్య న్యూస్:** రాజీవ్ యువ వికాసం పథకం దళారులను నమ్మి మోసవద్దని ఎంపీడీఓ తేళ్ళూరి శ్రీనివాసరావు సోమవారం ప్రకటనలో తెలిపారు.



అనంతరం ఆయన మాట్లాడుతూ కొంతమంది వ్యక్తులు అధికారుల పరిచయం ఉంది, పై స్థాయిలో మాట్లాడి మీకు లోన్ ఇప్పిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందన్నారు. లబ్ధిదారులు అటువంటి మాటలను నమ్మకుండా ఈ పథకంలో ఎటువంటి మధ్యవర్తిత్వం ఉండదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతను ఆర్థికంగా, వృత్తి పరంగా అభివృద్ధి చేయడానికి రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తుందని తెలియజేశారు. ఈ పథకం కింద అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన యువతీ, యువకులు ప్రయోజనం పొందవచ్చని తెలిపారు. అప్లై చేసే అభ్యర్థి వయస్సు18 నుండి 35 సంవత్సరాల మధ్య ఉండాలన్నారు. నిరుద్యోగంగా ఉండి, స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పొందేందుకు ఆసక్తి కలిగిన వారు ఆన్ లైన్ లో అప్లై చేసుకోవాలన్నారు. ఏదైనా గుర్తింపు పొందిన ఒక నైపుణ్య శిక్షణ పూర్తి చేసి ఉండాలి లేదా శిక్షణ తీసుకోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. అర్హులైన అభ్యర్థులు మీ సేవ కేంద్రం ద్వారా దరఖాస్తు చేసుకోని, దరఖాస్తులను మండల పరిషత్ కార్యాలయం మణుగూరు నందు సమర్పించాలన్నారు. ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, నిబంధనల ప్రకారం జరుగుతుందన్నారు


## ఏప్రిల్ 2న దేవనకొండలో వ్యవసాయ కార్మికుల సంఘం జిల్లా విస్తృత సమావేశం

**దేవనకొండ మార్చి 31సూర్య న్యూస్ :** ఏప్రిల్ 2వ తేదీ న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా విస్తృత సమావేశం దేవనకొండలోని సిఎల్ఆర్సి భవనంలో జరుగునని ఆ సంఘం మండల కార్యదర్శి మహబూబ్ బాషా,ఉపాధ్యక్షులు యూసుఫ్ బాషా లు వీరేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు.కరువు ప్రాంతమైన కర్నూలు జిల్లా లో ఉపాధిని కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని జిల్లా నుండి భారీగా వలసలు ఉన్నాయంటే అది పాలించిన పాలకుల పాపమేనని వారు పేర్కొన్నారు .ఉపాధి ,భూమి మౌలిక సదుపాయాలను గ్రామీణ ప్రాంతాలలో కల్పించడంలో పాలకులు విఫలమవుతున్నారని విమర్శించారు,తిరిగి ఇప్పుడు పి.ఫోర్ పేరుతో ప్రభుత్వం సరికొత్త నాటకానికి తెరతీసిందని పేదరిక నిర్మూలనకు భూమి లేని నిరుపేదలకు భూమిని హక్కుగా ఇవ్వడమే పరిష్కారం అని పేర్కొన్నారు మిగులు భూమిని పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు వ్యవసాయ కార్మిక సంఘం రాబోయే రోజుల్లో తీసుకునే కర్తవ్యాలపై సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని గ్రామీణ పేదలను ఐక్యం చేయడమే వ్యవసాయ కార్మిక సంఘం లక్ష్యం అని వారు పేర్కొన్నారు ఈ సమావేశానికి సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి వీరశేఖర్ ,కె.వి నారాయణలతో పాటు జిల్లా ఆఫీస్ బేరర్స్ జిల్లా కమిటీ సభ్యులు మరియు ఆయా మండలాల ముఖ్య కార్యకర్తలు హాజరవుతారని సమావేశానికి ఆహ్వానించబడ్డ వారు అందరూ సకాలంలో హాజరుకావాలని వారు కోరారు.

# కన్నుల పండుగగా శ్రీ లక్ష్మీ కొత్త వెంకటరమణ స్వామి కళ్యాణోత్సవం

**యాడికి మార్చి 31 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని కమలపాడు పంచాయతీ



చింతలాయపల్లె సమీపంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ కొత్త వెంకటరమణ స్వామి దేవస్థానంలో స్వామివారికి కల్యాణోత్సవం పండితులు హరి స్వామి పవన్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు.కళ్యాణానికి గంగవరం రవితేజ దంపతులు రవ్వ మధుసూదన్ దంపతులు ఆసీనులై కళ్యాణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు అనంతరం రవ్వ ఫ్యామిలీ ఆధ్వర్యంలో రాత్రి భోజనాలు ఉదయం అల్పాహారము మధ్యాహ్నము విందు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని అంతా గంగవరం ఫ్యామిలీ ఆధ్వర్యంలో నిర్వహించారు యాడికి నుండి కొత్త రాయుడు కొండకు ఉచిత ప్రయాణ సౌకర్యాలు ప్రసాదం పంపిణీలు లైటింగ్ సౌకర్యముస్వామివారికి కళ్యాణానికి గుడి ప్రాంగ ణమంతా శుభ్రం చేయించి అన్ని రకాల వసతులు ఏర్పాటు చేయించారు స్వామి వారి గుడికి సంవత్సరం అంతా సహకారం అందించిన వారికి సన్మాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంగవరం చంద్రయ్య, శ్రీధర్, శేఖర్, పవన్, రాజా, గుణ, రవ్వ ఫ్యామిలీ ఆధ్వర్యంలో రవ్వ మోహన్, బాల, పుల్లయ్య, పుల్లయ్య, రాము, నితిన్, శ్రీహరి, మహేష్, మధు, కమలపాడు చింతలాయ పల్లె గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు



**మహానంది మార్చి 31 సూర్య న్యూస్** మహానంది మండలంలోని గ్రామాల్లో రంజాన్ పండగను ముస్లింలు సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. నెల రోజులపాటు



కఠోర ఉపవాస దీక్షలతో గడిపిన ముస్లింలు దీక్షలను విరమించి పండుగను జరుపుకున్నారు. నూతన దుస్తులు ధరించి, చిన్నా పెద్దా తేడా లేకుండా ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈద్గాల వద్ద మౌలానాలు ప్రార్థనలు చేయించి, రంజాన్ ప్రాముఖ్యత గురించి వివరించారు. దువాలు అనంతరం పరస్పరం ఆలింగనం చేసుకుని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.గతించిన తమ కుటుంబ సభ్యుల సమాధుల వద్దకు వెళ్లి నివాళులు అర్పించారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు

**గోరంట్ల మార్చి 31 సూర్య న్యూస్** కఠోర ఉపవాస దీక్షలు ముగిసిన అనంతరం సోమవారం గోరంట్ల మండల వ్యాప్తంగా ముస్లిం మైనార్టీలు భక్తిశ్రద్ధలతో రంజాన్ (





ఈదుల్ ఫితర్) పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా గోరంట్ల పట్టణంలోని హిందూపురం రోడ్డులో గల పాత ఈద్గా మరియు నూతన ఈద్గా మైదానాలలో ఈద్గా కమిటీలు ముస్లిం మైనార్టీ కమిటీలు ప్రత్యేక ప్రార్థనలకు అవసరమైన ఏర్పాట్లను నిర్వహించారు, ఈ సందర్భంగా పట్టణంలోని ముస్లిం మైనార్టీలు పెద్ద ఎత్తున ఆయా మసీదులకు చేరుకొని ర్యాలీగా ఈద్గా మైదానాలు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు, అనంతరం మత గురువు ఖుర్ఆన్ లోని ఆధ్యాత్మి కతను బోధించారు, సర్వ మానవ జాతికి మంచి జరగాలని, ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో సిరి సంపదలతో పాడి పంటలతో ఉండాలని శిరస్సు వంచి అల్లాహ్ ను ప్రార్థించారు. అనంతరం ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు,అనంతరం మండలం లోని మల్లాపల్లి, బూధిలి,పాలసముద్రం,వానవోలు,పులేరు గ్రామాలలోని ఈద్గా మైదానాలలో ముస్లిం మైనార్టీలు భక్తిశ్రద్ధలతో రంజాన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సీఐ బోయ శేఖర్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పట్టణ ప్రజల దాహార్తి తీర్చడం కోసం
# చలివేంద్రాలు ఏర్పాటు

**హిందూపురం మార్చి 31సూర్య న్యూస్** శాసనసభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు హిందూపురం పురపాలక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో ప్రధాన కూడలి






లో ఐదు చలబంద్రాలను ఏర్పా టు చేశారు. ఉగాది పర్వదినం రోజు రెండు కేంద్రాలు ఏర్పాటు చేయగా తాజాగా సోమవారం మరో మూడు కేంద్రాలను మున్సిపల్ చైర్మన్ డి ఈ రమేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ డి ఈ రమేష్ కుమార్ కమిషనర్ సంగం శ్రీనివాసులు మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల వివిధ పనుల నిమిత్తం పట్టణంలో వస్తూ ఉంటారని ప్రజల దాహార్తి తీర్చడం కోసం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశించిన విధంగా ప్రధాన కూడలిలో ఐదు చలవేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మున్సిపల్ కార్యాలయం, రహమత్ పురం సర్కిల్ ఎన్టీఆర్ సర్కిల్ చిన్న మార్కెట్ పాత బిపిఎల్ షోరూం వద్ద ఆర్టీసీ బస్టాండ్ ముందు తదితర ప్రాంతాల్లో కోసం చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం చేసినట్లు తెలిపారు చలివేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుతూ ఫిల్టర్ వాటర్ ను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఇ మోహన్, ఏ ఈ లు జనార్ధన్ శంకర్ మున్సిపల్ కౌన్సిలర్లు అంజలి రెడ్డి సతీష్ కుమార్ రాఘవేంద్ర ఇర్షాద్ అహమ్మద్ మల్లికార్జున మహాలక్ష్మి భారతి నాగేంద్రమ్మ,దుర్గా మంజుల నాగమణి నాయకులు దుర్గా నవీన్ హరీష్ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేని మెడికల్ ను స్టోర్ సీజ్

**ప్రొద్దుటూరు మార్చి 31 సూర్య న్యూస్** పట్టణం లో ఆంధ్ర కేసీఆర్ రోడ్డులో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహ మెడికల్ స్టోర్ ను డ్రగ్ ఇన్స్పెక్టర్ మాధవి సిబ్బంది సీజ్ చేశారు.






మెడికల్ స్టోర్ నిబంధనలకు విరుద్ధంగా మందుల విక్రయం, అర్హతలు లేకపోయినా మందులు విక్రయిస్తున్న విషయంపై స్పందనలో కొందరు ఫిర్యాదు చేయడంతో ఎట్టకేలకు డ్రగ్ ఇన్స్పె క్టర్ స్పందించారు. ఈ మేరకు తనిఖీలు నిర్వహించిన డ్రగ్ ఇన్స్పెక్టర్ మాధవి ఎట్టకేలకు మెడికల్స్ జిడికల్ స్టోర్కు తాళాలు వేశారు. ఎందుకు సీజ్ చే యాల్సి వచ్చింది.

# సేవలలో భేష్ జవ్వాది కుటుంబం

## వనవాసీకి వితరణలో వీరిదే కీలకపాత్ర..గిరిజన విద్యార్ధులకు వీరు అందిస్తున్న సహకారం మరువలేనిది

### దాతల వితరణకు సార్ధకత చూపండి:వనవాసీ గౌరవ సలహాదారు బివిఎస్ఎల్

**చర్ల మార్చి 31 సూర్య న్యూస్ :** చర్లకు చెందిన జవ్వాది కుటుంబం సేవాకార్యక్రమాలలో ముందుంటూ పేదలకు సహకారమందించడం అబినందనీయమని విశ్రాంత ప్రభుత్వ ప్రదానోపాద్యాయులు, వనవాసీ కళ్యాణ పరిషత్ గౌరవ సలహాదారులు బివిఎస్ఎల్ నర్సింహారావు అన్నారు. ఉగాది పర్వదినం పుర్కస్కరించుకొని జవ్వాది కుటుంబ సభ్యుడు, హైదరాబాద్ లో సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా పనిచేస్తున్న జవ్వాది ప్రశాంత్ అతని స్నేహితులు కడారి ముని యుగందర్, త్రిపురాన నాగరాజు, బొడ్డుచర్ల శ్రీనివాస కార్తీక్, వల్లోజు బాగ్యయ్య, సూరి ఆదిత్య కుమార్ ల సహకారంతో వనవాసీ విద్యార్దులకు 30 ట్రంకు పెట్టెలను వితరణగా అందచేసారు. ఈ సందర్భంగా వనవాసీ ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్ బాబు అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో బివిఎస్ఎల్ మాట్లాడారు. వనవాసీ కళ్యాణ పరిషత్ అనుసరిస్తున్న ధర్మం, సేవాకార్యక్రమాల పట్ల ఆకర్షితులై అనేక వితరణలను అందచేస్తూ సంస్దలో కీలక భూమిక పోషించడం గర్వకారణమని అన్నారు. గిరిజన పేద విద్యార్దులపై అబిమానంతో ఆ కుటుంబం ఇప్పటికే రూ. 30 లక్షల భూమిని వితరణగా అందించడంతో పాటు బియ్యం, పరుపులు, పాదరక్షలు, భోజన ఏర్పాట్లు చేసిన విషయాన్ని గుర్తుచేసారు. ఆదివాసీ మహిళలపై ప్రేమాభిమానాలతో చర్లలో ఎవరూ చేయనివిదంగా 35 మంది గర్భిణి మహిళలకు సీమంతం చేసి వారిని గౌరవించుకున్న తీరు అందించినందనీయని అన్నారు. గోదావరి వరదల సమయంలోనూ వరద బాదిత కుటుంబాలకు రూ. 80 వేల విలువచేసే వంట పాత్రలను అందచేసారన్నారు. అనేక మంది పేద విద్యార్దులకు, క్రీడాకారులకు ఆర్దిక సహాయం అందించిన వీరిని ఆదర్శంగా తీసుకొని మరింతమంది ముందుకు వచ్చి సంస్దకు సహకరించాలని విజ్ఞప్తి చేసారు.

ఇటువంటి అనేక మంది దాతల సహకారంతో తెలంగాణా రాష్ట్రంలోని అన్ని వనవాసీ విద్యార్ది నిలయాల కంటే చర్లలోని వనవాసీ విద్యార్ది నిలయం స్వయం ప్రతిపత్తితో నడుస్తుందన్నారు. కమిటి సభ్యులు శక్తి సామర్ధ్యాల కారణంగానే ఈ ఘణత దక్కించుకుందని ప్రశంసించారు. ప్రభుత్వ ఉపాద్యాయులు, జవ్వాది కుటుంబ సభ్యుడు నరేంద్రబాబు మాట్లాడుతూ విద్యపై తమకు గల మక్కువతో ఇటువంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. చదువుకొని అభివృద్దిలోకి వస్తే మీకుటుంబాలు ఆర్దికంగా నిలదొక్కుకుంటాయని అన్నారు. ప్రతి విద్యార్ది చదువుపై దృష్టి సారించి ఉన్నత స్దితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. వనవాసీ జిల్లా సంఘటనా కార్యదర్శి కోరం సూర్యనారాయణ మాట్లాడుతూ ఆదివాసీలు, విద్యార్దులపై జవ్వాది కుటుంబంకు గల ప్రేమాభిమానాలకు కొదవలేదని అన్నారు. ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాల ద్వారా వీరు ఆదివాసీ విద్యార్దులకు సహకారమందించడం హర్షనీయమన్నారు. వనవాసీ సంస్దకు ప్రభుత్వం నుండి కాని కార్పోరేట్ శక్తుల నుండి కాని నిదులు రావని స్పష్టం చేసారు. సంస్ద దాతల సహకారంతో స్వయం ప్రతిపత్తితో నడుస్తుందన్నారు. పేద విద్యార్దల ఉన్నతికి మరింత మంది దాతలు ముందుకురావాలని పిలుపునిచ్చారు. వనవాసీ చర్ల మండల కార్యదర్శి మల్లాది సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ దాతలు అందచేదిన వితరణలను సద్వినియోగ పరుచుకొని ప్రతి ఒక్కరూ శ్రద్దగా చదివి ఉన్నత స్దితికి చేరుకోవాలన్నారు. అప్పుడే దాతల వితరణకు సార్దకత ఉంటుందన్నారు. విద్యార్దులు ధర్మానుగుణంగా మంచి నడవడికతో ఉంటు ఇటువంటి ఇటువంటి దాతలు సహకరిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జవ్వాది కుటుంబ సభ్యులు జవ్వాది మురళీకృష్ణ, జవ్వాది శ్రీనివాసరావు, పామర్తి కౌషిక్, నిలయ కమిటీ సభ్యులు గోగికార్ రాంలక్ష్మణ్, వేములపల్లి ప్రవీణ్ బాబు, గొంది ప్రసన్న, పోలిన రమాదేవి, పాశికంటి శ్రీదేవి, శివరాజుల కిషోర్, రాజేష్ కుమార్ పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## ఉగాది పండుగ సందర్భంగా...
# అన్నదాన కార్యక్రమం

**ధర్మవరం మార్చి 31 సూర్య న్యూస్** పట్టణంలో రజిని ట్రస్టు /రక్త బంధం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉగాది పండగ సందర్భంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో ధర్మవరం రైల్వే స్టేషన్





చుట్టుపక్కల నిరాశ యాత్రీకులకు అన్నదానము చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమాజ సేవకులు నాగరాజు, మాట్లాడుతూ ట్రస్ట్ సభ్యులు సహకారంతో సహకారంతో అన్నదానం చేయడం జరిగింది అభాగ్యులకు అన్నదానం చేయడం గొప్పదానం ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉంది. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు అప్పరు మాట్లాడుతూ మన ఇంట్లో జరిగే ఫంక్షన్లకు కానీ వర్ధంతి కానీ మనకు ఉన్నదాంట్లో కొంతైనా పేదవారికి పంచడం చాలా సంతోషకరమని తెలియజేశారు ట్రస్ట్ సభ్యులు జయశంకర్, మాట్లాడుతూ అన్నదానము రక్తదానం చేయాలనుకున్నవాళ్లు9391553146, 9731135903 ఫోన్ నెంబర్ సంప్రదించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, సమాజ సేవకులు కేతా లోకేష్, శంకర, భాష,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ముస్లిం ఆర్థికంగా సామాజికంగా బాగుండాలన్నదే ప్రభుత్వ ప్రయత్నం..

### ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్

**ధర్మవరం మార్చి 31 సూర్య న్యూస్** తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పట్టాల శ్రీరామ్ మాట్లాడుతూ ప్రతి ముస్లిం కుటుంబం ఆర్థికంగా, సామాజికంగా బాగుండాలన్నదే ఎన్డీఏ





ప్రభుత్వ లక్ష్యమని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రంజాన్ పండుగలో భాగంగా ధర్మవరం పట్టణంలోని ఈద్గా మైదానంలో జరిగిన సామూహిక ప్రార్థనల్లో వారు ఇరువురు పాల్గొన్నారు. మత పెద్దల సందేశాన్ని ఆయన విన్నారు. అనంతరం ముస్లిం సోదరులను పరిటాల శ్రీరామ్, చిలకం మధుసూదన్ రెడ్డి ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పరిటాల శ్రీరామ్ చిలకం మధుసూదన్ మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్? మాసంలో నిబద్ధతతో నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేస్తూ నియమ నిష్టలతో గడిపారన్నారు. నెల రోజులు ఎంతో నిష్టతో ఉపవాసాలు ఉండి ఆకలిదప్పుల విలువ తెలుసుకొని పవిత్రంగా జరుపుకునే ఈద్ ఇదని పేర్కొన్నారు. సహనం, త్యాగం, జాలి, దయ, సేవాగుణాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలనే దృఢ సంకల్పంతో పిల్లలు, యువతకు దిశా నిర్దేశం చేసిన మాసం ఇది అన్నారు. మహమ్మద్ ప్రవక్త ఆదేశానుసారం అనాది నుంచి నేటి వరకు ఫిత్రా పేరిట ఆహారం, వస్త్రాలు, నగదు రూపంలో పేదలకు సాయం చేస్తూ వస్తోన్న సంప్రదాయం ఎంతో గొప్పదన్నారు. ప్రభుత్వం ముస్లిం మైనార్టీల కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తోందన్నారు. వారు ఆర్థికంగా ఎదిగే విధంగా ప్రోత్సాహకాలు అందిస్తోందని వారు అన్నారు. వందలాది మంది ముస్లిం సోదరులు పట్టణంలోని కేతిరెడ్డి కాలనీలోని సమీపంలో గల ఈద్గా మైదానంలో రంజాన్ పండుగను అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. ముస్లిం మత పెద్దలు సోదరులు ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు. ఈద్గా వద్దకు పెద్ద ఎత్తున ముస్లింలు హాజరై ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ముత్తల్లి అందరికీ ప్రత్యేక ప్రార్థనలు చేయించారు. తదుపరి ఒకరినొకరు ఈద్ ముబారక్ అంటూ ముస్లిం సోదరులు పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. చిన్నారుల సైతం ఈద్ ముబారక్ అంటూ శుభాకాంక్షలు తెలుపుకోవడం అందరినీ ఆకట్టుకుంది.

# సాంకేతిక ఆధారంగా నేరాల పై నిఘా

**జిల్లా పోలీసు శాఖకు కేటాయించనున్న డ్రోన్ పనితీరు ను పరిశీలించిన: జిల్లా ఎస్పీ**

**కర్నూలు మార్చి 31సూర్య న్యూస్ :** సాంకేతిక ఆధారంగా నేరాల కట్టడి పై దృష్టి పెట్టామని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం





ఆంధ్రప్రదేశ్ డిజిపి ఆఫీసు నుండి కర్నూలు జిల్లా పోలీసు శాఖకు కేటాయించనున్న డ్రోన్ కెమెరా పనితీరు ను కర్నూలు ఏపిఎస్పీ 2 వ బెటాలియన్ లో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని స్మార్ట్ పోలీసింగ్ తో నేరాలను నియంత్రించడానికి డ్రోన్ సాంకేతికతను ఉపయోగించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

**డ్రోన్ కెమెరా గురించి:-** ఈ డ్రోన్ కెమెరా చెన్నై మార్క్ ( %పిూాా% ) ఎయిరో (ఓపిసి) ప్రైవేట్ లిమిటెడ్ కు చెందినది. శాంతి భద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, విపత్తు నిర్వహణ, వివిధ బందోబస్తులు, బహిరంగ సభలు, జాతరలు/ఊరేగింపు సమయంలో జన సమూహాన్ని పర్యవేక్షించడం , క్రౌడ్ మేనేజ్మెంట్ ద్వారా అవాంఛనీయ సంఘటనలు నిలువరించుట, సెన్సిటివ్/హాట్స్పాట్ ప్రాంతాల్లో గస్తీ నిర్వహించుటకు, వరదలు, భూకంపాల వంటి విపత్తు సమయాలలో రెస్క్యూ %ం% సహాయక చర్యలు చేపట్టుట,అనుమానితులను గుర్తించడం, ట్రాఫిక్ రద్దీ ప్రాంతాలు , పండుగలు,ఉత్సవాలు, కర్నూలు లు, అత్యవసర సమయాలలో 5 కిలోమీటర్ల వరకు ఈ డ్రోన్ ప్రయాణించగలదు. నాటుసారా తయారీ,పేకాట స్థావరాలు, బహిరంగ/పబ్లిక్ ప్రదేశాల్లో అనుమానితులను, నగర శివారులలో చట్టవ్యతిరేక/అసాంఘిక కార్యకలాపాలపై ,రాత్రి సమయాలలో వాహనాల నెంబర్ల ను కూడా నైట్ విజన్ కెమెరాతో పర్యవేక్షిస్తుంది. వరదలు, రెస్క్యూ సమయాలలో పే లోడ్ టెక్నాలజీ తో బాధితులకు సహాయం అందించడానికి 5 కేజీల ఫుడ్ గానీ లేదా మెడికల్ వస్తువులు గానీ తీసుకెళ్లగలదు. ఈ కార్యక్రమంలో ఏపిఎస్పీ 2 వ బెటాలియన్ డిఎస్పీ రమణ, స్పెషల్ బ్రాంచ్ సిఐ తేజమూర్తి, కర్నూలు నాల్గవ పట్టణ సిఐ మధుసూధన్ గౌడ్ , ఇతర అధికారులు ఉన్నారు.

## యువకులు దురలవాట్లకు దూరంగా ఉండడంతో పాటు
# దైవభక్తిని కలిగి ఉండాలి

**హొళగుంద మార్చి 31 సూర్య న్యూస్:** దేశ ప్రజల యువకులు, ముస్లిం యువతీ, యువకులు దురలవాట్లకు దూరంగా ఉండడంతో పాటు దైవభక్తిని కలిగి ఉండాలని మౌలివి హబీబుల్లా జామయి, మరియు సున్ని మసీదు హాఫీజ్ టిప్పుసుల్తాన్ లు ఉపదేశించారు. అహలె హదీస్, అహలే సున్నతుల్ జమాత్, తబ్లిక్ జమాత్, దూదేకుల సున్ని జమాత్ మసీదుల నుండి ముస్లిం సోదరులు అల్లాను ప్రార్థిస్తూ పురవీధుల గుండా ఈదుగాకు చేరుకుని నమాజు చేశారు. అహలె హదీస్ ఈదుగాలో మౌల్వి హబీబుల్లా జామయి మరియు అసలే సున్నతుల్ జమాత్,తబ్లిక్ జమాత్ నందు హాఫీజ్ టిప్పుసుల్తాన్,దూదేకుల జమాత్ హాఫీజ్ కబీర్ లు వారి వారి ఈద్గాలనందు ముస్లింలను ఉద్దేశించి ప్రసంగిస్తూ యువతీ ,యువకులు నమాజ్, రోజా, జకాత్,హజ్ తోపాటు దైవచింతనలతో మెలగాలని అన్నారు. యువకులు మట్కా, గుట్కా, సారా, గంజాయి, గ్యాంబ్లింగ్ వంటి దురలవాట్లకు దూరంగా ఉండి సమస్త సమాజం,నవ సమాజం కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రపంచ శాంతితో పాటు దేశంలో శాంతి నెలకొల్పడానికి అందరూ ఏకంగా ఉండాలని దేశాభివృద్ధికి కష్టపడాలని విజ్ఞప్తి చేశారు. యువత చెడుతోవన పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని అలాగే వారిపై నిఘా పెట్టాలని పేదరిక నిర్మూలన కోసం అందరూ సహకరించాలని ఉపదేశించారు. దేశ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యంతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడిపంటలు కళకళలాడాలని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగం పొందాలని, వృద్ధులు , తల్లిదండ్రులు, గురువులు, పెద్దలపట్ల గౌరవభావంతో చూడాలని ఉపదేశించారు. దేశ సమగ్రతకు



కట్టుబడి ఉండాలని కులమతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి జీవించాలని అన్నారు. దానధర్మాలు చేయడం ,పేదరిక నిర్మూలన చేయడం, దైవభక్తి కలిగి ఉండటం, దేశం గర్వించకలిగేలా ఉండటమే రంజాన్ పండుగ సారాంశం అని పేర్కొన్నారు. యువకుల చెడుతోవ వల్ల కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయని, పిల్లలు విద్యకు దూరమవుతున్నారని ఆవేదన చెందారు. ఈదుగా ప్రార్థనల్లో ఆయా మసీదుల ముతవల్లీలు కొలిమి వాహిద్,షాలీ ఫక్రుసాబ్, ముల్లా సర్దార్ జి,ఎం.అల్లాబక్షి,దూదేకుల ఖాజాసాబ్, కబీర్ సాబ్,పేషిమాములు, మౌజన్ లు ముస్లిం మత పెద్దలు, ముస్లిం మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రార్థన చేశారు. ముస్లిం సోదరులు ఒకరికొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ పండుగ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు. డి.ఎస్.పి వెంకట్రామయ్య,సీఐ రవిశంకర్ రెడ్డి,ఎస్సై దిలీప్ కుమార్ భారీ పోలీసు బందోబస్తును నిర్వహించారు.



గజ్జహల్లి, వందవాగాలి, ఇంగళదహాల్,ఎల్లార్తి, హెబ్బటం, ఎండి హల్లి, సులువాయి, నెరనికి,ముద్దటమాగి తదితర గ్రామాల్లో ముస్లిం సోదరులు రంజాన్ పండుగను ఘనంగా జరిపారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు మసీదులను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. ముతవల్లిలను, ఇమామ్, మౌజనులను శాలువా కప్పి పూలమాలలు వేసి ముస్లిం సోదరులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఇళ్ళకు వెళ్ళి ముస్లిం సోదరులు వారివారి ఇళ్ళలో చేసిన పండుగ ప్రత్యేక తీపి వంటకం ఫిర్నీని తాగి,మంచి మంచి వంటకం తిని ఒకరినొకరు ఈద్ ముబారక్ చెబుతో పండుగను సుఖసంతోషాలతో జరుపుకున్నారు.

## గూడూరు షణ్ముఖానంద రెడ్డి కుటుబానికి
# న్యాయం చేసారా..!

**పీ.హెచ్.ఆర్.సి వివరణ కోరగా..స్పందించని హెచ్.ఆర్ సత్య శ్రీనివాస్**

**యాడికి మార్చి 31 సూర్య న్యూస్:** మండలంలోని బోయరెడ్డిపల్లి గ్రామము సమీపములో గల అదాని సిమెంట్ ఫ్యాక్టరీలో 2024 డిసెంబరు 18న యాడికి మండలం బోయరెడ్డిపల్లి




వద్ద ఉన్న అదాని సిమెంట్ ఫ్యాక్టరీలో కూలర్లో మరమ్మతులు చేస్తుండగా జరిగిన ప్రమాదంలో ఐదుగురు తీవ్రంగా గాయపడగా, ఒకరు మృతిచెందారు. తీవ్రంగా గాయపడిన ఉద్యోగి, నిట్టూరు గ్రామానికి చెందిన గూడూరు షణ్ముకానందరెడ్డి (30) బెంగళూరులో చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడు. మరమ్మతులు చేపట్టడానికి వెళ్లిన కార్మికులు కూలర్ తలుపులను ఒక్కసారిగా తెరవడంతో నిప్పుకణికలు ఎగిరి వారిపై పడ్డాయి. గాయపడ్డ షణ్ముకానందరెడ్డిని చికిత్స నిమిత్తం అనంతపురం తరలించారు. మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలించగా మూడున్నర నెలలుగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. విషయం తెల్సుకున్న పీ.హెచ్.ఆర్.సి సభ్యులు అదాని సిమెంట్ ఫ్యాక్టరీ హెచ్.ఆర్ సత్య శ్రీనివాస్ ను కలిసి మృతుడి కుటుబానికి న్యాయం చేశారా అని వివరణ కోరగా కనీసం సమాధానం కూడా చెప్పలేదని మండిపడ్డారు. మృతుడి కుటుంబీకులను కలిసి వారి కోరిక మేరకు న్యాయ పోరాటం చేస్తామని అన్నారు. తరచు ప్రమాదాలు జరుగుతున్నా యాజమాన్యం డబ్బుతో ప్రజల ప్రాణాలను కొంటూ నిర్లక్ష్యం వహిస్తుందని, సిమెంట్ కర్మాగారంలో జరిగిన ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని అదాని సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ పీపుల్ హ్యూమన్ రైట్స్ జనరల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ సుధాకర్ రెడ్డి,పీపుల్ హ్యూమన్ రైట్స్ స్టేట్ జనరల్ సెక్రెటరీ గుండా నారాయణస్వామి, పీపుల్స్ హ్యూమన్ రేట్స్ జిల్లా ప్రెసిడెంట్ విశ్వనాథ్,జిల్లా సెక్రెటరీ లింగం చంద్రశేఖర్ , జాయింట్ సెక్రెటరీ కుండా లక్ష్మీ నారాయణ,తాడిపత్రి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మార్కె మురళి, సెక్రెటరీ చింతా తిరుమలేష్, జాయింట్ సెక్రెటరీ మూలింటి శివప్రసాద్, , తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన
# తాజా, మాజీ ఎమ్మెల్యేలు

**మణుగూరు మార్చి 31 సూర్య న్యూస్:** ముస్లిం సోదరులకు పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మనిషిలోని చెడుభావనల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగరంజాన్ అని తాజా, మాజీ ఎమ్మెల్యేలు చెప్పుకొచ్చారు. సోమవారం మణుగూరు సింగరేణి స్టోర్స్ ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ముస్లిం



సోదరులను ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ అల్లా చూపిన మార్గంలో నడవాలని, అల్లా చల్లని దీవెనలు అందరికీ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్టు వారు తెలిపారు. రంజాన్ పండుగ ముస్లింలకు ఎంతో పవిత్రమైనది. రంజాన్ పండుగ సామరస్యానికి, సుహృద్భావానికి, సర్వమానవ సమానత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక. అల్లాహ్ దీవెనలతో నియోజకవర్గంలోని ప్రజలకు సకల శుభాలు కలగాలని కోరుకున్నారు. ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఖాదర్, యూసఫ్ నివాసాలకు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు వెళ్లి ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రేగా మాట్లాడుతూ క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టతన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని తెలిపారు. మనిషిలోని చెడుభావనల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ రంజాన్ అని అన్నారు.

# పులివెందుల లో ఘనంగా ఈద్-ఉల్-ఫితర్

**పులివెందుల మార్చి 31సూర్య న్యూస్:** రంజాన్ పండుగలో భాగంగా ముస్లిం సమాజంలో శాంతి, సోదర భావాన్ని సూచిస్తూ నిర్వహించిన ఈద్ -ఉల్ -ఫితర్ ను ముస్లిం సోదరులు అందరూ భక్తి శ్రద్ధలతో ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. నెల రోజుల ఉపవాసాల అనంతరం నెలవంక కనపడడంతో రంజాన్ పండుగను సోమవారం ముస్లిం సోదరులు జరుపుకున్నారు. పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు లో గల ఈద్గా సమీపంలో



జరిగిన ఈద్ -ఉల్ -ఫితర్ ప్రత్యేక ప్రార్థనలకు ముస్లిం సోదరులు హాజరైనారు. ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. పండగ సందర్భంగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సీఐలు ఉలసయ్య, వెంకటరమణ, ఎస్ఐ నారాయణ తమ సిబ్బందితో కలిసి ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ముస్లిమ్ సోదరుల అభివృద్ధికి, సంక్షేమానికి
# కట్టుబడి ఉన్న ప్రభుత్వం

### ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి..రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్

### కర్నూలు నగరంలో రంజాన్ ప్రార్థనలో పాల్గొన్న మంత్రి టీజీ భరత్,జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు మార్చి 31సూర్య న్యూస్ :** ముస్లిమ్ సోదరుల అభివృద్ధికి, సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా నగరం లోని పాత ఈద్గాలో జిల్లా కలెక్టర్, ముస్లిం సోదరులతో కలిసి మంత్రి టీజీ భరత్ ప్రార్థనలు చేశారు..అనంతరం మంత్రి, కలెక్టర్ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముస్లిం సోదరులందరూ ఎంతో పవిత్రతతో, భక్తిశ్రద్ధలతో, ఆనందంగా జరుపుకుంటున్న పండుగ రంజాన్ అని పేర్కొన్నారు. వర్షాలు బాగా కురిసి, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా ఉండేలా దీవించాలని అల్లాహ్ ను ప్రార్థించానని మంత్రి తెలిపారు..నిన్న ఉగాది, నేడు రంజాన్ పండుగలు రావడం సంతోషం అని,కర్నూలు నగరంలో కుల, మతాలకు అతీతంగా అందరూ అన్ని పండుగలను జరుపుకోవడం ఆనవాయితీ అని మంత్రి పేర్కొన్నారు.. ఇలా హిందూ,



ముస్లిం భాయా భాయా నినాదానికి ప్రతీక కర్నూలు నగరం అని మంత్రి పేర్కొన్నారు.

**త్యాగానికి ప్రతీక రంజాన్: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

త్యాగానికి ప్రతీక రంజాన్ అని, రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు క్రమశిక్షణ, ధార్మిక చింతన, నియమనిష్టలతో నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షతో అల్లాహ్ ను



ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పేర్కొన్నారు.. ఈరోజు రంజాన్ పండుగ జరుపుకుంటున్న సందర్భంగా జిల్లా ప్రజలందరికీ కలెక్టర్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# జోన్8లో ఆగని అవినీతి నిర్మాణాలు..!

**రోడ్ వైనింగ్ ఆక్రమణ సహకరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు..?**

**విశాఖపట్నం/పెందుర్తి మార్చి 31సూర్య న్యూస్** జీవీఎంసీ,జోన్8,97వార్డ్, సచివాలయం సంఖ్య 497 సుజాతనగర్ మెయిన్ రోడ్ బిఆర్టిసి రోడ్డు ఆనుకొని 25 అడుగుల రోడ్డు




వైండింగ్ ని ఆక్రమించి బిల్డింగ్ నిర్మాణం చేశారు ఈ నిర్మాణానికి ఎటువంటి అనుమతులు లేకపోయినా టౌన్ ప్లానింగ్ అధికారులు సహకరించి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారు ఈ నిర్మాణం పై టౌన్ ప్లానింగ్ అధికారులకు పలు ఫిర్యాదులు అందినప్పటికిని అధిక మొత్తంలో ప్యాకేజీ తీసుకున్నారని అభియోగాలను నిజం చేస్తూ నిర్మాణాన్ని కొనసాగించే దిశగా ప్లానింగ్ అధికారులు ముందుకు అడుగులు వేస్తున్నారు నిర్మాణానికి నోటీసులు ఇచ్చిన పట్టించుకోని యజమాని ప్రభుత్వ జీవోలను ఉల్లంఘించటమేనని స్థానికులు అంటున్నారు అధికారులకు నోటీసులు చిత్తు కాగితాల కనిపిస్తున్నాయని చట్టాల జీవోలకు గౌరవం ఇవ్వలేని అధికారులు ఉన్నంతవరకు ఇటువంటి అక్రమ నిర్మాణాలు జరుగుతాయని వీరికి నచ్చినంత ముట్ట చెబితే అక్రమ నిర్మాణాలు సక్రమ నిర్మాణాలుగా సర్టిఫికెట్ను ఇచ్చేస్తారు టౌన్ ప్లానింగ్ ఉన్నత స్థాయి అధికారులు జీవీఎంసీ కమిషనర్ 25 అడుగుల రోడ్డు వైన్డింగ్ ఆక్రమింపపై చర్యలు తీసుకొని అక్రమంగా నిర్మించిన నిర్మాణం పరిచర్యలు తీసుకోవాలని సహకరించిన అధికారిపై శాఖా పరమ చర్య తీసుకోవాలని స్థానికులు కమిషనర్ను డిమాండ్ చేస్తున్నారు.

## మురపాక కాళిదాసు శర్మకు
# ఉగాది పురస్కారం

**పార్వతీపురం మన్యం మార్చి 31 సూర్య న్యూస్ :** పార్వతీపురం పట్టణానికి చెందిన ప్రముఖ నాడి జ్యోతిష్యులు మురపాక కాళిదాసు శర్మ కు కి ఉగాది పురస్కారం




లభించింది. ఆదివారం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ ఆధ్వర్యంలో జరిగే ఉగాది ఉత్సవాలులో భాగంగా పలువురికి ఉగాది పురస్కారాలు లభించాయి. అందులో భాగంగా పార్వతిపురం మన్యం జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ , జిల్లా ఎస్పీ ఎ.స్ మాధవరెడ్డి లు మురపాక కాళిదాసు శర్మ అందిస్తున్న పలు సామాజిక సేవలను గుర్తించి ఉగాది పరిష్కారం అందించి సన్మానించారు. ఈ సందర్భంగా కాళిదాసు శర్మ ను పట్టణంలో పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో జేసి శోబిక, ఏఎస్పి అంకిత సురాన , డీ ఆర్వో కె. హేమలత తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో రంజాన్

**ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు**

**రుద్రవరం మార్చి 31 సూర్య న్యూస్:** మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగను ముస్లిం సోదరులు సోమవారం జరుపుకున్నారు.





అత్యంత పవిత్రమైన రంజాన్ మాసంలో నెల రోజుల పాటు ఉపవాస ప్రార్థనలు చేస్తూ ఐదు పూటల నవాజ్ చేసుకుంటూ, ఖురాన్ పఠణం చేస్తూ ఆధ్యాత్మిక చింతనతో గడిపి నెలవంక కనబడుట వలన ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈద్గా వద్ద హాఫీస్ రంజాన్ మాసం యొక్క గొప్పతనాన్ని వివరించారు, ఎంతో పవిత్రంగా భావించే ఖురాన్ ఈ మాసంలోనే ఆవిర్భవించిందని, ప్రతి ఒక్కరు మొహమ్మద్ ప్రవక్త సూచించిన మార్గంలో నడవాలని పేదలకు చేతనైన సహాయము చేయాలని వారు తెలిపారు. అనంతరం ఒకరికొకరు ఆలింగం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న యువనేత ముక్కా సాయివికాస్ రెడ్డి

**ముస్లింల భద్రత, సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం**



**రైల్వే కోడూరు మార్చి 31 సూర్య.న్యూస్ :** సాటి మనిషికి సాయం చేయాలన్న రంజాన్ పండుగ ఇచ్చిన సందేశం స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పేదలను ధనవంతులను చేయడానికి రంజాన్ పండుగకు ఒక రోజు ముందే బంగారు కుటుంబం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని కూడ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి తనయుడు ముక్కా సాయివికాస్ రెడ్డి అన్నారు పవిత్ర ఖురాన్ ఆవిర్భవించిన రంజాన్ మాసంలో పాటించిన కఠోర ఉపవాసదీక్షలను ముగించి నేడు ఆనందంగా ఈద్-ఉల్-ఫితర్ పండుగను జరుపుకుంటున్న ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ
## రాష్ట్ర అధికార ప్రతినిధి కొరముట్ల శ్రీనివాసులు

**రైల్వే కోడూరు మార్చి 31 సూర్య న్యూస్:** రంజాన్ మాసం క్రమశిక్షణ, ధాతృత్వం, ధార్మిక చింతనల కలియిక అయినా పవిత్ర రంజాన్ సందర్భంగా రైల్వే కోడూరు పట్టణ నడిబొడ్డున ఉన్న



మజీద్ ఇఫ్తార్ విందులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రైల్వే కోడూరు మాజీ శాసనసభ్యులు శ్రీనివాసులు రైల్వే కోడూరు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి అన్నమయ్య జిల్లా వైఎస్సార్ సీపీ యూత్ అధ్యక్షులు శివారెడ్డి పాల్గొని ముస్లిం మైనార్టీ సోదరులకి పవిత్ర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు రంజాన్ నువ్వు ఉద్దేశించి మాట్లాడుతూ నెలరోజులు కఠోర వ్రతం పాటించిన వారి శ్రమకు పరిపూర్ణ ప్రతిఫలం లభించే అని ఆయన అన్నారు. రంజాన్ మాసంలో వికసించిన ఆధ్యాత్మికత, ప్రేమ, దయ, సామరస్యపు కుసుమాలు ప్రజల జీవితాలలో గుభాళించాలని ఆయన ఆకాంక్షించారు. ఉపవాసంతో ఆకలి దప్పులతో మనిషిని భాదించడం కాదు పేదవాడి ఆకలి బాధలు తెలుసుకోవడమే ఇస్లాం ఉద్దేశ్య మన్నారు దుష్టచింతల్ని దురాగతాన్ని కుహన సంస్కారాన్ని ఎదుర్కొని సత్ప్రవర్తనను నమాజ్ నేర్పిస్తుందన్నారు. ఈ మాసంలోనే పవిత్ర ఖురాన్ గ్రంధం ఆవిష్క రించిందనీ రోజా (ఉపవాస వ్రతం) ఆరాధనను దైవం ఈ మాసం లోనే నిర్ణయించినందున రంజాన్ పండుగకు పవిత్రత గొప్పదనం వచ్చాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో వైయస్ కరిముల్లా ముజీబ్ డిఆర్యుసిసి మెంబర్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి, మండల నాగేంద్ర వైయస్సార్సీపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరులో భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

**ఈద్గాలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు...పాల్గొన్న ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు..వెల్లివిరిసిన మత సామరస్యం**

**ఎమ్మిగనూరు టౌన్ మార్చి 31 సూర్య న్యూస్**







మత సామరస్యం వెల్లివిరిసింది. ఎమ్మిగనూరు పట్టణంలో సోమవారం ముస్లింలు రంజాన్ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈద్గాలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉదయం నుంచే ఈద్గాలు, మసీదుల వద్దకు వెళ్లి ఈదుల్ ఫిత్ నమాజు చేశారు. ఒకరికొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మసీదుల్లో మతపెద్దలు రంజాన్ సందేశాన్ని వినిపించి అందులోని మంచి విషయాలకు వెల్లడించారు. ప్రతివ్యక్తి దానగుణం కలిగి ఉండాలని, తనకు ఉన్నదాంట్లో దానం చేయడమే గొప్పలక్ష్యంగా భగవంతుడు పేర్కొన్నారని గుర్తుచేశారు. ప్రతిఒక్కరూ మహ్మద్ ప్రవక్త చూసిన మార్గాన్ని అనుసరించాలని సూచించారు. ఎమ్మెల్యే డాక్టర్ బి వి జయ నాగేశ్వర్రెడ్డి నమాజుల్లో పాల్గొని ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ముస్లిం సోదరులు ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు జరుపుకున్నారు. ఉపవాసాలు, ప్రార్థనలు, దానధర్మాలతో నెలరోజుల పాటు నియమనిష్టలతో గడిపిన ముస్లింలు నేడు రంజాన్ పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకొన్నారు. స్థానికంగా ఉన్న ఈద్గాలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పవిత్రమైన రంజాన్ మాసంలో నెలరోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు ఆచరించి, ఈరోజు పండుగజరుపుకుంటున్న ముస్లింలందరికి తెలుగుదేశం అధినేత చంద్రబాబు తరపున, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ తరపున శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ముస్లిం కుటుంబానికి ఆనందం, ఐశ్వర్యాలను అల్లా ప్రసాదించాలని కోరుకున్నట్టు తెలిపారు. ముస్లింలు బంధుమిత్రులతో కలిసి సంతోషంగా ఈద్ ఉల్ ఫితర్ వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు

# ఘనంగా రంజాన్ పండుగ

**ప్రొద్దుటూరు మార్చి 31 సూర్య న్యూస్ :** నీరు పేదలకు దానధర్మాలు చేయడం, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే ఇస్లాం ముఖ్య ఉద్దేశమని మత పెద్దలు తెలిపారు. సోమవారం



పట్టణం లోని కొర్రపాడు రోడ్డు లో ఈద్గా ఆవరణంలో పట్టణం పరిధిలోని వేలాది మంది ముస్లిం సోదరులు, చిన్నారులతో కలిసి పవిత్ర రంజాన్ పండుగ నమాజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి ముస్లిం సోదరులతో కలిసి రంజాన్ పండుగ నమాజు చదివారు. అనంతరం ప్రసంగిస్తూ పవిత్ర రమజాన్ విశిష్ఠత మరియు పవిత్ర రంజాన్ మాసంలో కాకుండా ఇతర సమయాల్లో కూడా పేద సాదలకు తమ శక్తిమేర సహాయ సహకారాలు చేయడం, ఇతరులతో కలిసి మెలిసి వెలగడం, ప్రతిరోజూ 5 పూటలా నమాజు చదవడం, ఉపవాసాలు పాటించడం ఇస్లాం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అనంతరం రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు పాటించిన ఉపవాస దీక్షలకు మానవులు జీవిత కాలంలో చేసినపాపాలు ప్రక్షాళన చేయాలని యావత్ ముస్లింల కోసం ప్రత్యేక ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో పీఠాధిపతి కుటుంబీకులు, గురువులు ముస్లిం మైనారిటీ నాయకులు,ముస్లింసోదరులు, చిన్నారులు పవిత్ర రంజాన్ పండుగ నమాజుఆచరించారు. నమాజు అనంతరం ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకుని ప్రతి ఒక్కరూ ఈద్ ముబారక్ తెలుపుకున్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన
# ఆలూరు ఎమ్మెల్యే బి.విరుపాక్షి

**ఆలూరు (రూరల్)మార్చి31 సూర్య న్యూస్:** రంజాన్ పండుగ సందర్భంగా ఆలూరు నియోజకవర్గం శాసన సభ్యులు బి.విరుపాక్షి మరియు ఆయన సోదరులు బుసినే



వెంకటేషులు,బుసినే శ్రీ రాములు మరియు తనయుడు బుసినే చంద్ర ఆలూరు నియోజకవర్గంలోని వివిధ మండలాల ముస్లిం మైనారిటీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మరియు నియోజకవర్గం వ్యాప్తంగా వున్న ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు మనమంతా సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలనీ, ముస్లిం సోదరులకు అంతా మంచే జరుగుతుందని, ఇప్పుడు కూడా ఆలూరులో ముస్లిం సోదరులు ఎన్నో సమస్యలతో సతమతమవుతున్నారని వారి సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఈసారి ప్రత్యేకంగా కులమతాలకు అతీతంగా ఉగాది, రంజాన్ పండుగలు ఒకరోజు వెనుక ఒకటి రావడంతో అందరూ కలిసి మెలిసి పండుగలను జరుపుకోవడం ఆనందంను కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో తాలూకాలోని ముస్లిం సోదరులు,మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు



**దేవనకొండ మార్చి 31 సూర్య న్యూస్:** ముస్లిముల పవిత్ర రంజాన్ పండుగను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మండల వ్యాప్తంగా జరిగిన వేడుకలలో ముస్లిం సోదరులు ఈద్గాల వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరి కొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ప్రేమ, సోదర భావం, శాంతికి చిహ్నామే రంజాన్ పర్వదినమన్నారు.

## పర్యావరణానికి,శారీరక
# ఆరోగ్యానికి దోహదం

**చేసేది తాటి విసనకర్ర ప్రముఖ నటులు గౌతమ్ రాజు, జోగి నాయుడు**

**ఆత్రేయపురం మార్చి 30 సూర్య న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి అనూస్ హెూమ్ వద్ద రావులపాలెం సామ్ అడ్వాన్స్



ఫిజియోథెరపీ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్ ఆధ్వర్యంలో తాటి ఆకుల విసినికర్రలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రముఖ సినీ నటులు గౌతమ్ రాజు, జోగి నాయుడు, నెల్లూరు హరిబాబులు చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాటి ఆకుల విసిన కర్ర ల వాడకం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు శారీరక ఆరోగ్యాన్ని, విద్యుత్ ఆదా చేసుకోవచ్చు అని అంతే కాకుండా కొంతమందికి జీవనోపాధిని కూడా కల్పించవచ్చునని కాబట్టి ఈ వేసవి తాపాన్ని తట్టుకోవడానికి తాటి విసిన కర్రలను అందరూ ఉపయోగించాలని కోరుకుంటూ వీటిని పంపిణీ చేస్తున్న నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రముఖ సినీ నటులు గౌతమ్ రాజు, జోగి నాయుడు, నెల్లూరు హరిబాబు, జైపూర్ రాంబాబు, పెద్దింటి రామం, సిద్ధాంతి సత్తిబాబు, మేస్త్రి నాగు, ఆత్మకూరు కాశి, శేషయ్య, లండన్ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ మోహిత్ సీత, డాక్టర్ సూర్య చంద్ర రావు,శ్యామ్, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్ ఎస్ ఎస్ ఉగాది ఉత్సవాలు

**పాల్గొన్న ఎమ్మెల్యే సుజనా చౌదరి**

**విజయవాడ మార్చి 31 సూర్య న్యూస్ :** ఆర్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవాలు ఘనంగా జరిగాయి..విశ్వ వసు నామ సంవత్సరం ఉగాది రోజున రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ విజయవాడ, మహానగర్ ఆధ్వర్యంలో ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు కేశవరావ్ బలిరాం హెడ్గేవార్ జయంతిని పురస్కరించుకొని విద్యాధరపురం లేబర్ కాలనీ గ్రౌండ్స్ లో ఆర్ఎస్ఎస్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) ముఖ్యఅతిథిగా పాల్గొని ఆర్ ఎస్ ఎస్ వ్యవస్థాపకులు కేశవ్ బలిరామ్ హెడ్గేవార్, గోల్వాల్కర్ ల చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్ర మంలో భాగంగా స్వయం సేవక్ లు పలు విన్యాసాలు, యోగాసనాలు, కర్ర సాము, ప్రదర్శించారు.. అనంతరం "వనవాసి" పుస్తకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుజనా చౌదరి మాట్లాడుతూ





రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ ప్రారంభమై 100 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంలో ఉగాది నాడు డాక్టర్ హెడ్గేవార్ జయంతి రోజున కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. సంస్కృతి, సాంప్రదాయాలను తెలియజేస్తూ అనేక తరాలుగా స్వయం సేవకులు దేశ నిర్మాణంలో భాగస్వాములుగా ఉన్నారన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థలోనూ కీలకపాత్ర పోషించారని తెలిపారు. మన దేశ చరిత్ర కాపాడటంలో కూడా సంఘ కీలక భూమిక పోషించిందని గుర్తు చేశారు. ఆర్ఎస్ఎస్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ ఓలేటి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సమాజాన్ని పట్టిపీడిస్తున్న అనేక రుగ్మతలను పారద్రోలుతూ జాతిని జాగృతం చేస్తుందన్నారు. స్వయం సేవకులు దేశంలోని అన్ని రంగాలలో రాజకీయ, విద్యార్థి, కార్మిక, కర్షక ఇలా అన్ని రంగాల్లో స్వయం సేవకులు ప్రాధాన్యం పెంచారని తెలిపారు. అంతేగాక వరదలు,ప్రకృతి విపత్తులు సంభవించిన సమయాలలోనూ స్వయం సేవకులు ముందుకు వచ్చి సహాయ పునరావాస కార్యకలాపాలను నిర్వహించడం జరిగిందన్నారు. విజయవాడ మహానగర్ సంఘ చాలక్ అన్నదేవర కృష్ణ ప్రసాద్, విభాగ సంఘచాలక్ కోనేరు దుర్గాప్రసాద్ , కర సేవకులు పాల్గొన్నారు.

## మండలంలో ఎక్సైజ్ దాడులు

**చింతలపూడి మార్చి 31 సూర్య న్యూస్** మండలంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఏలూరు జిల్లా శ్రీలత మరియు డిస్టిక్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ ఏలూరు జిల్లా ఏ ఆవులయ్య ఆదేశాల ప్రకారం చింతలపూడి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోగల చింతలపూడి మండలం మేడిశెట్టి వారి పాలెం లో గోదా దుర్గా అనే మహిళను 02 లీటర్ల నాటు సారాయితో అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేయడమైనది అని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సి ఐ పి. అశోక్ తెలిపినారు. ఈ దాడులలో ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ ఎస్సై లు ఆర్ వి ఎల్ నరసింహారావు మరియు జె. జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.



### హెూరాహెూరీగా ఎద్దులకు...
## బండలాగుడు పోటీలు

ఎద్దులతో బండ లాగిస్తున్న యువకులు



**రుద్రవరం మార్చి 31 సూర్య న్యూస్** మండలంలోని శ్రీరంగాపురం గ్రామంలో హెూరాహెూరీగా ఎద్దులకు బండలాగుడు పోటీలు నిర్వహించారు. సోమవారం ఉగాది పండుగ సందర్భంగా పోలేరమ్మ తిరుణాల నిర్వహిస్తారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఎద్దులకు రెండు కేటగిరీలో బండలగుడు పోటీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మొదటి రోజు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 10 జతల ఎద్దులకు బండలాగుడు పోటీలు హెూరాహెూరీగా నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొందిన ఎద్దులకు రూ 40, 30 ,20, 15,10, వేల రూపాయల నగదు బహుమతులను అందజేస్తారు. ఈ బండలాగుడు పోటీలను తిలకించడానికి మండలంలోని పలు గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వీరికి నిర్వాహకులు భోజన వసతి కల్పించారు.

### రైల్వే కోడూరు ప్రజలకి రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన
## ముస్లిం మైనార్టీ నాయకురాలు మెహతాజ్

**రైల్వే కోడూరు మార్చి 31 సూర్య న్యూస్:** నియోజకవర్గం వ్యాప్తంగా రంజాన్ పండుగను జరుపుకుంటున్న ముస్లిం మైనార్టీ సోదరీ సోదరీమణులకు అల్లా మహమ్మద్ ప్రవక్త



అభిమానులకి అనుచర గణానికి పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు రంజాన్ భక్తి శ్రద్ధ నిష్ఠ ఒకరి పట్ల ఒకరికి ప్రేమ అనురాగాలని పెంపొందిస్తుందని ఇహలోక మాలిన్యం అంటకుండా శరీర ఆత్మను ఆధ్యాత్మికత వైపు నడిపించేందుకు కటోర నిరాహార దీక్షల అనంతరం ఘనంగా పవిత్ర రంజాన్ వేడుకలను జరుపుకోవడం జరుగుతుందన్నారు. కులమతాలకతీతంగా అందరినీ ఐక్యపరిచే మహత్తరమైన వేడుక పవిత్ర రంజాన్ ఇఫ్తార్ విందు యొక్క ప్రత్యేకత అని తెలిపారు అల్లా మహమ్మద్ ప్రవక్త ఆశీస్సులతో రైల్వే కోడూరు ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అల్లాని ప్రార్థిస్తున్నానన్నారు.

### ఉలిమెల్ల లేక్ ఫ్రంట్ లో అలరించిన
## సాంస్కృతిక కార్యక్రమాలు

**పులివెందుల మార్చి31 సూర్య న్యూస్:** పట్టణంలోని స్థానిక డాక్టర్ వైఎస్ఆర్ ఉల్లిమెళ్ల లేక్ ఫ్రంట్ నందు రంజాన్ సందర్భంగా సోమవారం ఎస్కే డాన్స్ స్టూడియో వారి ఆధ్వర్యంలో విద్యా దీపం మూవీ నుంచి రంజాన్ సాంగ్ విడుదల సందర్భంగా జగన్నాథం మూవీ టీం హీరో రాయలసీమ భరత్, స్కూల్ లైఫ్ మూవీ హీరో అండ్ డైరెక్టర్ పులివెందుల మహేష్, వృషభ మెయిన్ లీడర్ జీవన్ రెడ్డి, వృషభ సపోర్టింగ్ క్యారెక్టర్ కిట్టు ఈ ప్రోగ్రాం కు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మాస్టర్ శ్రావణ్ నిర్వహించు నృత్య ప్రదర్శనలో భాగంగా విద్యా దీపం మూవీ నుంచి ఉగాది వచ్చింది, జై బోలో జై బోలో, డాకు మహారాజు నుండి దబిడి దిబిడి మరియు పుష్ప నుంచి గంగోరమ్మ తల్లి పాటలకు నృత్య ప్రదర్శన చేశారు. ఈ పాటలు ప్రేక్షకులకు ఎంతగానో ఆకట్టుకున్నాయి, ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి టి. విశ్వనాథ్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ బి. వరప్రసాద్ రెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## అధికంగా అడిగితే పిర్యాదు చేయండి

**చొడేపల్లి మార్చి 31సూర్య న్యూస్:** మండలంలో వెలసిన ప్రముఖపుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానం నందు పెద్దబోగము, చిన్న భోగము సమర్పించు భక్తులు శు



బ్రపరచుటకు దేవస్థానమునకు రెండు వందలు,శుభ్రపరచు వారికి అరువందలు మాత్రమే ఇవ్వాలని, భక్తుల నుండి పిర్యాదులు అందితే చర్యలు వుంటాయని, అలాగే, సుబ్రపరచేటప్పుడు చేతి వాటం చూపితే చర్యలు వుంటాయని ఉప కమీషనర్ మరియు కార్యనిర్వాహణాధికారి ఏకాంబరం తెలియజేసారు.కావున ఇక మీదట బోయకొండ గంగమ్మ దేవస్థానం నందు ఎవరైనా అధికముగా పైకము అడిగితే సదరు భక్తులు దేవస్థానం కార్యాలయం లో పిర్యాదు చేయవచ్చును.

# ఘనంగా మోదా బైలాంజనేయ స్వామి ఉరుసు

**హిందూపురం మార్చి 31సూర్య న్యూస్ :** మండలకేంద్రంలో మోద గ్రామంలో వెలిసిన బైలాంజనేయ స్వామి ఉరుసు ఘనంగా జరిగింది. ఉగాది పండుగ పర్వదినం సందర్భంగా మరుసటి రోజు మోద గ్రామంలో వెలిసిన ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఉరుసు నిర్వహించడం గత కొన్ని ఏళ్లుగా వస్తున్న ఆనవాయితీ. సాయంత్రం ఆలయం వద్ద ఉరుసు అవగానే శ్రీ సీతారాముల విగ్రహాలను సేవారతంపై గ్రామంలో ఊరేగించారు. ఉరుసుకు వచ్చిన భక్తులకు అన్నదానం, మజ్జిగ వంటిసౌకర్యాలను ఆలయ కమిటీ వారు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మాజీ ఎంపిటిసి పూజన్న, కుమార్, శివ, మారుతి రెడ్డి, మోహన్, రవి, లక్ష్మణ్, డెకరేషన్ అంజనప్ప, ఆనందపాళ్యం డి క్రిష్టప్ప, సివిల్ ఇంజినియర్ గిరిధర్ కుమార్,పెద్ద ఎత్తున చుట్టుపక్కల గ్రామాల నుంచి నుంచి భక్తులు వేలాది భక్తులు, తదితరులు పాల్గొన్నారు.పరిగి ఎస్ ఐ, రంగడు,పోలీస్ సిబ్బంది ఉత్సవాలు లో ఇలాంటి సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేశారు.





### కోళ్ల వ్యర్థాలతో అనారోగ్య పాలవుతున్న
## గ్రామ ప్రజలు

**చింతలపూడి మార్చి 31 సూర్య న్యూస్** మండలం లో రాఘవపురం గ్రామ శివారు జగనన్న కాలనీ వద్ద పరిస్థితి చాలా దారుణంగా ఉందని చనిపోయిన కోళ్ల రోడ్డు వెంబడి



వేస్తున్నరనిదుర్వాసనతో అక్కడి ప్రజలు మరియు, రోడ్డు వెంబడి ప్రజలకు చాలా ఇబ్బంది కరం గా ఉందని చనిపోయిన కుక్కలు, కోళ్ళు వేయటంతో అనారోగ్యాలు వస్తున్నాయని, రాత్రి పూట దోమలు ఎక్కువ అవుతున్నాయని, చనిపోయిన కోళ్లను, కుక్కలు తీసుకువచ్చి, ఇంటి ముందు వేస్తున్నాయని, చాలా ఇబ్బందులు పడుతున్నామని, జగనన్న కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున ఉన్నతాధికారులు దృష్టిపెట్టి వెంటనే రోడ్డు వెంబడి ఉన్న, చనిపోయిన కోళ్ల కోళ్ల వ్యర్థాలు, కుక్కల వ్యర్థాలు, వెంటనే తొలగించాలని, గ్రామ ప్రజలు ఉన్నతాధికారులను కోరుకుంటున్నారు.

## నర్సిపూడి సంధిపూడి ఆర్ అండ్ బి రోడ్డుకు మహర్దశ

రెండు పొరల రోడ్డు నిర్మాణానికి రూ.5 కోట్లు ...ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**ఆలమూరు మార్చి 30 సూర్య న్యూస్:** కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం నర్సిపూడి నుండి సంధిపూడి వరకు గల ఆర్ అండ్ బి రోడ్ కు మహర్దశ రానుంది.



అధ్వానంగా ఉన్న ఈ రోడ్డు ను పునః నిర్మించాలని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రభుత్వానికి నివేదించడంతో ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేశారు. కడియం-వెదురుమూడి రోడ్డులో గల 10 వ నెంబరు కిలోమీటరు రాయి(నర్సిపూడి) నుంచి 23.880 కిలోమీటరు రాయి(సంధిపూడి) వరకూ అంటే 13.88 కిలోమీటర్ల దూరంలో రెండు పొరలతో బిటి రోడ్డు నిర్మాణం చేపడతారు. ఈ రోడ్డు నిర్మాణం జరిగితే నర్సిపూడి గ్రామస్తులతో పాటు నవాబుపేట, పెనికేరు, కలవచర్ల,కొత్తూరు సెంటర్, చింతలూరు, పెద్దపళ్ల,పినపళ్ల,సంధిపూడి గ్రామాల ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. అంతేగాక కొత్తపేట, మండపేట, రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గాల ప్రయాణికులకు కూడా ఎంతో అనువుగా మారనుంది.త్వరలోనే ఈ రోడ్డు నిర్మాణానికి టెండర్లు పూర్తి చేసి పనులు మొదలు పెడతారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్థానిక విలేకరులకు తెలిపారు.

### పవిత్రరంజాన్ శుభాకాంక్షలు తెలిపిన...
## ముస్లిం మైనార్టీ నాయకులు సుంకేసు రఫీ



**రైల్వే కోడూరు మార్చి31 సూర్య న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు అభిమానులకి ముస్లిం మైనారిటీ సోదర సోదరీమణులకు రైల్వేకోడూరు వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ సుంకేసుల రఫీ పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు రైల్వే కోడూరు ప్రజలంతా అల్లా మొహమ్మద్ ప్రవక్త ఆశీస్సులతో ఒకరి పట్ల ఒకరు ప్రేమానురాగాలు కలిగి సుఖశాంతులతో వర్ధిల్లాలని అల్లాను ప్రార్థిస్తు ఆకాంక్షిస్తున్నాను అన్నారు.

### ఏప్రిల్ 6 నుండి 8వ తేదీ వరకు శ్రీ కోదండ రామాలయంలో
## శ్రీరామనవమి ఉత్సవాలు

**తిరుపతి మార్చి 31సూర్య న్యూస్ :** తిరుపతి శ్రీకోదండరామస్వామి వారి ఆలయంలో ఏప్రిల్ 6 నుండి 8వ తేదీ వరకు శ్రీ రామనవమి ఉత్సవాలు ఘనంగా జరగనున్నాయి.ఏప్రిల్ 6న శ్రీ రామనవమి సందర్భంగా ఉదయం మూలవర్లకు అభిషేకం, ఉదయం 8 నుండి 9 గంటలకు శ్రీ సీత లక్ష్మణ, ఆంజనేయ సమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం, మధ్యాహ్నం 3 గంటలకు శ్రీ రామనవమి ఆస్థానం వైభవంగా జరుగనుంది. రాత్రి 7 గంటలకు హనుమంత వాహనంపై శ్రీరాములవారు ఆలయ మాడ వీధుల్లో విహరిస్తారు.

**ఏప్రిల్ 7న శ్రీ సీతారాముల కల్యాణం :-** ఏప్రిల్ 7వ తేదీన ఉదయం సీతాలక్ష్మణ సమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్సవర్లకు అభిషేకం చేస్తారు. ఉదయం 9 నుండి 10 గంటల వరకు టిటిడి పరిపాలనా భవనం నుండి ఏనుగు మీద ముత్యాల తలంబ్రాలను ఆలయం వరకు ఊరేగింపుగా తీసుకెళతారు. రాత్రి 7 నుండి 9.30 గంటల వరకు శ్రీ సీతారామ కల్యాణం వేడుకగా జరుగనుంది. రూ.1000/- చెల్లించి గృహస్తులు కల్యాణంలో పాల్గొనవచ్చు. వీరికి ఒక ఉత్తరీయం, ఒక రవికె, ఒక లడ్డూ ప్రసాదం బహుమానంగా అందజేస్తారు.

**ఏప్రిల్ 8న శ్రీరామ పట్టాభిషేకం :-** ఏప్రిల్ 8న ఉదయం 8 గంటలకు తిరుపతిలోని శ్రీ నరసింహతీర్థం నుండి ఆలయ మర్యాదలతో తీర్థం తీసుకొచ్చి స్వామివారికి చతుర్దశ కలశ స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. రాత్రి 7 నుండి 8.30 గంటల వరకు శ్రీరామ పట్టాభిషేకం చేపడతారు. ఆ తరువాత బంగారు తిరుచ్చిపై శ్రీ సీతారామలక్ష్మణులను, ప్రత్యేక తిరుచ్చిపై శ్రీ ఆంజనేయస్వామివారిని మాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తారు.ఏప్రిల్ 9వ తేదీన సాయంత్రం 4 గంటలకు వసంతోత్సవం, ఆస్థానం నిర్వహించనున్నారు. అనంతరం సాయంత్రం 5 నుండి 6 గంటల వరకు తిరువీధి ఉత్సవం జరుగనుంది.

**ఏప్రిల్ 10 నుండి 12వ తేదీ వరకు తెప్పోత్సవాలు :** శ్రీ కోదండరాముని తెప్పోత్సవాలు ఏప్రిల్ 10 నుండి 12వ తేదీ వరకు ప్రతిరోజు రాత్రి 7 నుండి 8.30 గంటల వరకు శ్రీరామచంద్ర పుష్కరిణిలో వైభవంగా జరుగనున్నాయి. ఈ సందర్భంగా ప్రతిరోజూ ఉదయం 8 నుండి 9.30 గంటల వరకు స్నపనతిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు. మొదటిరోజు ఐదుచుట్లు, రెండో రోజు ఏడు చుట్లు, చివరిరోజు తొమ్మిది చుట్లు తెప్పలపై స్వామి వారు విహరిస్తారు.

### మడికి అంతరాష్ట్ర కూరగాయల మార్కెట్
## సమయాలు మార్పు

ఉదయం 5 గంటలకు, మధ్యాహ్నం ఒంటి గంటకు ఏప్రిల్ 1 నుంచి అమలు

**ఆలమూరు మార్చి 30 సూర్య న్యూస్:** అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం మడికి నాలుగు లైన్ల జాతీయ రహదారి చెంతనున్న అంతర్రాష్ట్ర కూరగాయల మార్కెట్ వేళలను మార్పు చేసినట్లు ఆ మార్కెట్ కమిటీ అధ్యక్షులు పాలూరి సత్తిబాబు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఉదయం 5 గంటల నుంచి ఈ మార్కెట్లో కొనుగోలు అమ్మకాలు జరుగుతాయి. అలాగే మధ్యాహ్నం ఒంటిగంట నుంచి తిరిగి



మార్కెట్ ప్రారంభం అవుతుంది. రోజుకు రెండు సార్లు ఈ మార్కెట్ నిర్వహించబడుతుంది. ఈ మారిన వేళలు ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని సత్తిబాబు తెలిపారు. ఈ వేళలు పాటించకుండా రైతులు లేదా వ్యాపారాలు మార్కెట్లో అమ్మకాలు,కొనుగోలు చేస్తే రూ.2 వేలు జరిమానా విధిస్తున్నట్లు వారు హెచ్చరించారు. ఇప్పటివరకు ఈ మార్కెట్లో వేలాపాల లేకపోవడం వల్ల అటు రైతులకు ఇటు కొనుగోలుదారులకు సమన్వయం కుదరక ఇరువురికి నష్టం వాటిల్లుతుంది. ఈ విషయాన్ని గుర్తించిన మార్కెట్ కమిటీ వారు ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు.ఈ మార్కెట్ కు ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల నుంచి పెద్ద ఎత్తున కూరగాయలను రైతులు తీసుకొస్తారు. అలాగే వీటికి కొనే వ్యాపారస్తులు కూడా వివిధ జిల్లాలు, దూర ప్రాంతాల నుంచి ఇక్కడికి వస్తుంటారు. ఖచ్చితమైన సమయాలు ఇప్పటివరకు పాటించకపోవడం వల్ల రైతులు ఎప్పుడు కూరగాయలు తేవాలో కొనుగోలుదారులు ఎప్పుడు రావాలో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. అందుకనే ఈ సమయాలను నిర్ణయించామని ఆ సమయాల్లోనే అమ్మకాలు కొనుగోలు జరుగుతాయని మార్కెట్ కమిటీ అధ్యక్షులు సత్తిబాబు వివరించారు.దూర ప్రాంతాల నుంచి వచ్చే రైతులు,వ్యాపారస్తులు ఈ మారిన వేళలను గుర్తించాలని ఆయన సూచించారు.

# అశ్వవాహనం లో ఊరేగుతున్న స్వామి అమ్మవార్లు

**(శ్రీశైలం(దేవస్థానం),మార్చి 31 సూర్య న్యూస్ :** ఉగాది ఉత్సవాలలో భాగంగా సోమవారం సాయంకాలము శ్రీ స్వామి అమ్మవార్లు అశ్వవాహన సేవ,అమ్మవారికి భ్రమరాంబా దేవి నిజాలంకరణ కార్యక్రమాలు జరిపించారు.

**అశ్వవాహన సేవ:-** వాహన సేవలో భాగంగా శ్రీ స్వామి అమ్మవారి ఉత్సవమూర్తులను అశ్వవాహనం పై ఆశీనులుగా వేంచేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించారు. అశ్వవాహనా ధీశులైన శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించడం వలన సమస్యలు తీరిపోతాయని సంతానార్థులకు సంతానం కలుగుతుందని చెప్పబడుతుంది.









**నిజాలంకరణ:-** ఉగాది ఉత్సవాలలో చేయబడుతున్న అలంకారాలలో భాగంగా సోమవారం సాయంకాలం శ్రీ అమ్మవారి ఉత్సవమూర్తిని భ్రమరాంబా దేవి నిజాలంకరణ స్వరూపంలో అలంకరింప చేయడం జరుగుతుంది. అష్టభుజాలను కలిగిన ఈ దేవి శూలం, బాకు, గధ, ఖడ్గం, విల్లు, బిరిశ మొదలగు ఆయుధాలను ధరించి జగన్మాతగా దర్శనమిస్తుంది. అమ్మవారి నిజాలంకరణ దర్శనం వలన సమస్యలన్నీ తొలగి పోయి సకల శుభాలు కలుగుతాయని నానుడి. కాగా పూజాదికాల తర్వాత ఆలయ ప్రాంగణంలో ప్రదక్షణగా ఉత్సవమూర్తులకు ఆలయ ఉత్సవం నిర్వహించారు. ఈ సాయంకాలము జరుగనున్న ఆలయ ఉత్సవంతో ఉగాది ఉత్సవాలు ముగిసాయి.

సూర్య
మంగళవారం 01 ఏప్రిల్, 2025


# ఏప్రిల్ 1వ తేదీ మంగళవారం ఐచ్ఛిక సెలవు

**అమరావతి మార్చి31సూర్య న్యూస్** ఏప్రిల్ 1వ తేదీ మంగళవారంను ఐచ్ఛిక సెలవు దినంగా (%ాజ్ాఅశీఋశ్రీ% హాలిడే ) ప్రకటిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య:637 ద్వారా సోమవారం ఆదేశాలు జారీ చేశారు.రాష్ట్ర వక్ఫ్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి నివేదిక మేరకు ఈదుల్ ఫితర్(రంజాన్) పర్వదిన అనంతర రోజైన ఏప్రిల్ 1వ తేదీ మంగళవారం ఐచ్ఛిక సెలవు దినంగా ప్రకటిస్తూ సిఎస్ ఉత్తర్వులు జారీ చేశారు.

## బొగ్గు, ఇసుక లారీలతో...
# ఆరోగ్య సమస్యలు

**ఎమ్మెల్యే కు వినతిపత్రం అందించిన రాజుపేట గ్రామస్థులు**

**మణుగూరు మార్చి 31 సూర్య న్యూస్:** బొగ్గు, ఇసుక లారీలు రవాణా జరగడం వలన ఇండ్లలో, ఆహారంలో దుమ్ము, దూళి పడి ఆరోగ్య సమస్యలతో ఎదుర్కొంటున్నామని



రాజుపేట గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజా భవన్)లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ను కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని రాజుపేట గ్రామంలో 50 సంవత్సరాలుగా నివసిస్తున్నామని, రోజుకి సుమారు 700వందల ఇసుక లారీలు, బొగ్గ టిప్పర్లు విపరీతంగా తిరగడం వలన వచ్చే దుమ్ము దూళికి రాజుపేట గ్రామస్తులకు శ్వాసకోశ సమస్యలు ఏర్పడి గ్రామ ప్రజలు అనారోగ్యానికి గురి అవుతున్నామని గోడును వెళ్లబుచుకున్నారు. భారీ వాహనాల కారణంగా పిల్లలు వృద్ధులు రోడ్డు దాటే పరిస్థితి లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నామని గతంలో సింగరేణి అధికారులతో మాట్లాడితే రోజు రోడ్లపై వాటర్ కొట్టిస్తామని చెప్పి ఆ మాటను పక్కకి పెట్టారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.

## పవిత్ర రంజాన్ ప్రార్ధనలో పాల్గొన్న...
# వోక్స్ బోర్డ్ డైరెక్టర్ సుంకేసుల రఫీ

**రైల్వే కోడూరు మార్చి 31 సూర్య న్యూస్:** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని సంతరించుకొని చిన్న రాజు పాడు గ్రామంలోని మజీద్ నందు వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ సుంకేసుల రఫీ రంజాన్



ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు ఇఫ్తార్ విందులో కుల మతాలకతీతంగా అందరిని ఆలింగనం చేసుకుని పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా రైల్వే కోడూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు అభిమానులకి ముస్లిం మైనారిటీ సోదరీ సోదరీమణులకు యావత్ ఆంధ్ర రాష్ట్రమంతా అల్లా ఆశీస్సులతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అల్లాను కోరుకుంటున్నట్లు తెలిపారు.ప్రజలంతా అల్లా మొహమ్మద్ ప్రవక్త ఆశీస్సులతో ఒకరి పట్ల ఒకరు ప్రేమానురాగాలు మెలగాలని పవిత్ర రంజాన్ సందర్భంగా తెలిపారు.

# డ్రోన్లతో నిఘా పర్యవేక్షణ




**కర్నూలు మార్చి 31సూర్య న్యూస్ :** జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు రంజాన్ పండుగ పురస్కరించుకుని డ్రోన్లతో పరిస్థితులను నిఘా పర్యవేక్షించారు. ఒకవైపు పటిష్ట బందోబస్తు నిర్వహిస్తూనే మరోవైపు ప్రార్థనా మందిరాల పరిసరాలు, ప్రదేశాలలో డ్రోన్ల తో నిఘా పటిష్టం చేశారు. ప్రార్థనలకు ఎలాంటి అవాంతరం/ ఆటంకం కల్గికుండా పరిసర ప్రాంతాలలో పోలీసు అధికారులు పటిష్ట భద్రత చేపట్టారు.

# నేటి నుండి హెూటళ్లు షాపులు

**రాత్రి 10 గంటల లోపే మూసివేయాలి: డిఎస్పి కె వి మహేష్**

**హిందూపురం మార్చి 31సూర్య న్యూస్:** పట్టణంలో రంజాన్ మాసం లో పొడిగించిన సమయ వేళల్లో నేటి నుంచి మంగళవారం యధావిధిగా రాత్రి 10 గంటల లోపే



హెూటల్లు షాపులు మూసివే యాలని హిందూపురం డి.ఎస్.పి కెవి మహేష్ సోమవారం ఒక ప్రకాటన లొ తెలిపారు.పవిత్రమైన రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలలో ఉన్న ముస్లిం సోదరులు దృష్టిలో ఉంచుకొని రాత్రి వేళల్లో సమయాలలో కొద్దిగా మార్పులు చేస్తూ 10 గంటల నుండి 10 30 వరకు వీటిని పొడిగించడం జరిగింది.అయితే రంజాన్ మాసం సోమవారం ముగియడంతో, పోలీసు నిబంధన పొడిగిస్తూ మంగళవారం నుండి రాత్రి 10 గంటల లోపే పట్టణంలోని హెూటల్లో షాపులు, మూసివేయాలని డిఎస్పీ ఆ ప్రకటనలో తెలియజేశారు.పోలీస్ నిబంధనలు తప్పక పాటించాలని సూచించారు.లేని పక్షం లో అలాంటి వారిపైశాఖ పరమైనచర్యలు తీసుకోబడునని తెలిపారు.

# రాష్ట్రంలో 51 కరువు ప్రభావిత మండలాలు ప్రకటన

**37 మండలాల్లో తీవ్రమైన కరువు, 14 మండలాల్లో మితమైన కరువు ఉన్నట్లు ప్రకటన**

**ఏపీ స్టేట్ బ్యూరో మార్చి 31సూర్య న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా 6 జిల్లాల్లో 51 కరువు ప్రభావిత మండలాలు గుర్తించామని రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా ఉత్తర్వులు జారీచేశారు. ఇటీవల రాష్ట్ర విపత్తుల నిర్వహణ కార్యాలయంలో నిర్వహించిన కరువు ప్రభావ కమిటీ సమావేశంలో జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖలు సమర్పించిన నివేదికలను కమిటీ నిశితంగా పరిశీలించింది. వివిధ జిల్లాల నుంచి వచ్చిన నివేదికలను తాము దృష్టిలో ఉంచుకుని, వర్షపాతం లోటు, పంటల నష్టం, భూగర్భ జలాల స్థాయి, వ్యవసాయ స్థితిగతులను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు సిసోడియా తెలిపారు. డ్రౌట్ మేనేజ్మెంట్ మాన్యువల్ ప్రకారం, రైతులకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వం వేసవి తీవ్రతను క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తోందని, అవసరమైన నిధులు, సబ్సిడీలు, సహాయక కార్యక్రమాలను అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

# ముగిసిన ఉగాది మహెూత్సవాలు

## పూర్ణాహుతి- అపబృధం -త్రిశూల స్థానం

**శ్రీశైలం(దేవస్థానం) మార్చి 31 సూర్య న్యూస్ :** ఉగాది మహెూత్సవాలలో భాగంగా చివరి రోజైన సోమవారము శ్రీ







స్వామి అమ్మవార్లకు విశేష పూజలు జరిగాయి. తర్వాత యాగశాల యందు శ్రీ చండీశ్వర స్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరము లోక కళ్యాణం కోసం జపాలు చేయబడ్డాయి. అలాగే నిత్య హెూమ బలిహారాణాల ను చేసి హెూమాలు జరిపించబడ్డాయి. తర్వాత యాగ పూర్ణాహుతి వసంతోత్సవము కార్యక్రమాలు జరిపించబడ్డాయి.

**పూర్ణాహుతి:-** పూర్ణాహుతి కార్యక్రమంలో శాస్త్రోక్తంగా నారికేళాలు పలు సుగంధ ద్రవ్యాలు ముత్యం, పగడం, నూతన వస్త్రాలు మొదలైన ద్రవ్యాలను హెూమగుండంలోకి అహుతి గా సమర్పించి యాగ కార్యక్రమాన్ని పూర్తి చేయబడింది. వసంతోత్సవం పూర్ణాహుతి తర్వాత వసంతోత్సవం జరిపించబడింది. ఈ కార్యక్రమంలో స్థానాచార్యులు (అధ్యాపక) వసంతాన్ని (పసుపు సున్నము సుగంధ ద్రవ్యాలను కలిపిన మంత్ర పూరిత జలము) సమత్రకంగా భక్తులపై ప్రోక్షించారు.

**అపబృధం -త్రిశూల స్థానం:-** వసంతోత్సవం తర్వాత చండీశ్వర స్వామికి మల్లికార్జున వద్ద అప్పృబృధం ఆ తర్వాత త్రిశూల స్థానం కార్యక్రమాలు జరిపించబడ్డాయి.

**అపబృ ధం:-** వసంతోత్సవం ముగిసిన వెంటనే చండీశ్వర స్వామిని ఆలయ ప్రాకార ప్రదక్షిణలో మల్లికా గుండం వద్దకు పల్లకిలో తీసుకురావడం జరుగుతుంది. తర్వాత చండేశ్వర స్వామికి అపబృదం జరిపించబడుతుంది. ఈ అపబృదంలో చండేశ్వర స్వామివారికి శుద్ధ జలము పంచామృతాలు, బస్మోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం,సుగంధోధకం, బిల్వాదకం, పుష్పోదకం, నారికేలోదకం మొదలైన వాటితో స్నపన కార్యక్రమం నిర్వహించబడింది.

**త్రిశూల స్థానం:-** అలాగే మల్లికా గుండంలో త్రిశూల స్థాన కార్యక్రమాన్ని జరిపించబడింది. త్రిశూల స్థానం జరిగే సమయంలో మల్లికా గుండం జలాన్ని తలపై ప్రోక్షించుకోవడం వలన పాపాలన్ని నశించి శ్రేయస్సు కలుగుతుందని చెబుతారు. ఈ కార్యక్రమంలో ఆలయం ఈవో ఎం. శ్రీనివాసరావు దంపతులు, అర్చక స్వాములు, వేద పండితులు పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో
# తీర గ్రామాలకు త్రాగునీరు

**మండలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నలబై వేల లీటర్ల త్రాగునీరు సరఫరా**

**చింతకోళ్ల, పాలకాయతిప్ప గ్రామాలకు త్రాగు నీరు అందించిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్**

**ఏపీ స్టేట్ బ్యూరో మార్చి 31సూర్య న్యూస్ :** అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో తీర గ్రామాలకు త్రాగునీరు అందించారు. కోడూరు మండలం చింతకోళ్ల,



పాలకాయతిప్ప గ్రామాల్లోని ప్రజలకు సోమవారం మండలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు జ్ఞాపకార్థం ప్రారంభించిన మండలి ఫౌండేషన్ ద్వారా ఆయా గ్రామాలకు నలబై వేల లీటర్ల త్రాగునీరు అందించారు. జనసేన పార్టీ మండల అధ్యక్షులు మర్రె గంగయ్య త్రాగునీటి పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవనిగడ్డ నియోజకవర్గంలోని తీర ప్రాంత గ్రామాల్లో వేసవిలో తలెత్తే త్రాగునీటి ఎద్దడి పరిష్కారానికి ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తన తండ్రి స్వర్గీయ మండలి వెంకటకృష్ణారావు జ్ఞాపకార్థం మండలి ఫౌండేషన్ పేరుతో ఇరవై వేల లీటర్ల త్రాగునీటి ట్యాంకర్ ఏర్పాటుచేసి తీర ప్రాంత ప్రజల త్రాగునీటి కష్టాలకు పరిష్కారం చూపారని తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆయన తీర ప్రాంత ప్రజల తరపున ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, పార్టీ టౌన్ అధ్యక్షులు కోట రాంబాబు, నాయకులు పూతబోయిన కరుణకుమార్, పూతబోయిన సీతారత్న సాయిబాబు, కాగిత రామారావు, తాతా శ్రీరామమూర్తి, కడవకొల్లు రంగా, ముద్దినేని చంద్రరావు, సనకా జగన్, బెల్లంకొండ వెంకటేశ్వరరావు, గాదే శ్రీనివాసరావు, గల్లా బాల భాస్కరరావు పాల్గొన్నారు.

## కోదండరాముని విగ్రహ ప్రతిష్ట మహెూత్సవంలో పాల్గొన్న
# ఎమ్మెల్యే సత్యానందరావు



**కొత్తపేట మార్చి 31సూర్య న్యూస్** కొత్తపేట మండలం ఏనుగుమహల్ లో అంగ రంగ వైభవంగా జరిగిన శ్రీ కోదండరాముని విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్, ధరణాల రామకృష్ణ, సిద్ధంశెట్టి సత్యనారాయణ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పవిత్ర రంజాన్ ప్రార్ధనలో చిన్న పరిశ్రమల శాఖ చైర్మన్ కేకే చౌదరి,
# రాష్ట్ర సాంస్కృతిక విభాగ అధ్యక్షులు పంతగాని

**రైల్వే కోడూరు మార్చి 31 సూర్యా న్యూస్ :** రంజాన్ పర్వ దినం సందర్భంగా రైల్వే కోడూరు పట్టణంలో చిన్న పరిశ్రమల శాఖ ఖాదీ చైర్మన్ కస్తూరి కోటేశ్వర చౌదరి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సాంస్కృతిక విభాగ అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ ముస్లిం సోదరులతో కలిసి పవిత్ర రంజాన్ ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని ఇస్తారు విందు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో బిసిఆర్ యువసేన నాయకులు సుమన్ నవీన్ కిషోర్ ప్రవీణ్ బిసిఆర్ మస్తాన్ పాల్గొన్నారు.





# పలువురికి వెంకట్రామ్ పరామర్శ

**అవనిగడ్డ మార్చి 31సూర్య న్యూస్ :** నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ సోమవారం నాగాయలంక మండలంలో పలువురిని పరామర్శించారు. నాగాయలంక



మండలం గుల్లలమోదలో గ్రామ సర్పంచ్ మేడా బసవమ్మ భర్త, సీనియర్ టీడీపీ నాయకులు మేడా బుజ్జాలు ఇటీవల గుండె శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆయనను పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. నాగాయలంకలో జనసేన పార్టీ నాయకుడు రేమాల బాబూరావుకు ఇటీవల చెయ్యి విరిగి చికిత్స అనంతరం ఇంటి వద్ద కోలుకుంటుండగా ఆయనను పరామర్శించారు.ఆయన వెంట నాగాయలంక డీసీ అధ్యక్షులు బండ్రెడ్డి నాగ మల్లికార్జునరావు (చినబాబు), టీడీపీ మండల అధ్యక్షులు మెండు లక్ష్మణరావు (చంటి), టీడీపీ టౌన్ అధ్యక్షులు ఉప్పల ప్రసాద్, టీడీపీ నాయకులు రేమాల బాబూరావు, కొక్కిలిగడ్డ నాగరాజు, మాజీ సర్పంచ్ దాసరి రాంబాబు, భోగిరెడ్డి బుజ్జిబాబు, మైలా హరిబాబు, యలవర్తి ఆది, జనసేన పార్టీ నాయకులు బండ్రెడ్డి హరి, మల్లికార్జునరావు, కమతం నరేష్, బండ్రెడ్డి శ్రీను, బొడ్డు విజయ్, ముమ్మారెడ్డి సురేష్ తదితరులు ఉన్నారు.

# పండగ పూట వృద్ధ దంపతులపై కొడుకు, కోడలు పైశాచికం

**చౌడేపల్లి మార్చి 31సూర్య న్యూస్:** సమాజంలో కొడుకు పుడితే చాలనుకుంటారు. ఇంటి పేరు నిలబెడతాడని గొప్పలు చెప్పుకుంటారు. పెం పకం నుంచి పెళ్లిళ్లు..ఆస్తి పంపకాల వరకు సుపుత్రు డికే సముచిత స్థానం కల్పిస్తారు. కానీ ఇందులో చాలా మంది కుమారులు జీవిత చరమాంకంలో తల్లిదండ్రు లను గాలికి వదిలేస్తున్నారు.ఆస్తి పాస్తులను తనపే రున రాసుకుని అనాథశ్రమాలలో వదిలేస్తున్నారు. ఇది చాలదన్నట్లు ఇంటిపని..వంట పనిచేయలేదంటూ వేధింపులకు గురిచేస్తున్నారు. మరికొందరు తమకు చెడు చేస్తున్నారన్న ఉద్దేశంతో ఆకారణంగానే ద్వేషం పెంచుకుంటున్నారు. అల్లారుముద్దుగా పెంచిన అమ్మా నాన్నలపైనే పిడుగుద్దులు కురిపిస్తున్నారు. ఇలాంటి ఘటనే చౌడేపల్లె మండలంలో చోటు చేసుకుంది.మండలంలోని ఏ.కొత్తకోట పంచాయతీ, అంకుతోటపల్లెకు చెందిన చిన్నపరెడ్డి (90), రాజమ్మ(85)కు ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. కుమార్తెలకు వివాహం చేసి మెట్టినింటికి పంపించారు. కుమారుడు మనోహర్ పెళ్లి చేసు కొని స్వగ్రామమైన అంకుతోటపల్లెలోనే నివాసం ఉన్నారు. తల్లిదండ్రులపై 1.60 సెంట్లను కుమారుడు తన పేరిట మార్చుకున్నాడు.కొంత కాలం తర్వాత



కొడుకు మనోహర్, కోడలు సరస్వతీ ఆనారోగ్యం పాలయ్యారు. తల్లిదండ్రులే తనకు చెడు చేశార ని, అందుకే ఇలా అయ్యిందని కొడుకు మనోహర్ భావిం చాడు. అప్పటి నుంచి అమ్మా నాన్నలపై దాడి చేయడం ప్రారంభించాడు. కొడుతూ.. తిడుతూ నిత్యం నరకం చూపిం చేవాడు. కోడలి సూటిపోటి మాటలకు అత్తామామలు నలిగి పోయేవారు. దీన్ని భరించలేక గత జనవరి 2న స్థానిక పోలీసు కౌన్సిలింగ్ ఇచ్చి పంపారు. రెండు వారాల క్రితం పలమనేరు ఆర్డీవోను సంప్రదించారు. కొడుకు లాక్కున్న భూమిని ఇప్పించాలని ప్రాధేయపడ్డారు. బతిమాలినా? నాయనా మాకు తిండీ తిప్పలు పెట్టాల్సిన పనిలేదు. ఎలాగోలా బతికేస్తాం. మమ్మ ల్ని కొట్టకుండా చూడండి నాయనా' అంటూ వృద్ధ దంపతులు పోలీసుల కాళ్లావేళ్లా పడ్డారు. కొడుకు, కోడలు నుంచి రక్షణ కల్పించాలని వేడుకున్నారు. ఈ మేరకు పోలీసులు గతంలో చిన్నవ రెడ్డి కొడుకు, కోడలకు కౌన్సెలింగ్ ఇచ్చి పంపించేశారు.

**పండగ పూట కాలూచేయి విరిచేశాడు:-!..** ఉగాది పండుగ అయిన ఆదివారం మళ్లీ చిన్నపరెడ్డిపై కుమారుడు దాడికి పాల్పడ్డాడు. విక్షణా రహితంగా తన తండ్రిని చితకబాదాడు. ఆపై కాలు, విరిచేశాడు. స్థానికులు ముందుగా పుంగనూరు ఆస్పత్రికి, ఆ తర్వాత మెరుగైన వైద్యం కోసం మదనపల్లెకు తీసుకెళ్లారు. పరిస్థితి విషమిం చడంతో అక్కడి వైద్యులు తిరుపతి రూయాకు తీసుకెళ్లాలని సూచించారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## ఐదేళ్లు ఎమ్మెల్యే, ఎంపీగా చేశారు..
# కనీస విజ్ఞత ఉందా

**ఒక మనిషి చావును అడ్డం పెట్టుకుని కుల రాజకీయాలు చేస్తారా**

**ప్రకాష్ రెడ్డి, గోరంట్ల మాధవ్ పై పరిటాల సునీత ఆగ్రహం**

**పాపిరెడ్డిపల్లి ఘటనలో ఒక వ్యక్తి చనిపోవడం బాధాకరం**

**ఆ కుటుంబానికి సాయం చేసేందుకు ముందుకురండి..నేను వస్తాను**

**ఘటన జరిగిన వెంటనే పోలీసులు దాడి చేసిన వ్యక్తిని అరెస్ట్ చేశారు**

**పరిటాల పేరు వాడితేనే మీకు రాజకీయ భవిష్యత్ ఉంటుందా**

**అనంతపురం :** ఐదేళ్లు ఎమ్మెల్యే, ఎంపీగా పని చేసిన తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, గోరంట్ల మాధవ్ కనీస విజ్ఞత లేకుండా వ్యవహరిస్తున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత



తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రామగిరి మండలం పాపిరెడ్డిపల్లి ఘటనలో తమ కుటుంబంపై చేస్తున్న ఆరోపణల మీద ఆమె తీవ్రంగా స్పందించారు. పాపిరెడ్డిపల్లి గ్రామంలో జరిగిన సంఘటన బాధాకరమని.. ఒక వ్యక్తి చనిపోతే ఆ కుటుంబం ఎంత బాధపడుతుందో అది మాకు బాగా తెలుసన్నారు. గతంలో నా భర్త, మామ, పరిటాల హరిని కోల్పోయి ఎంత బాధ పడ్డామో మాకు తెలుసన్నారు. గ్రామంలో ఉగాది పండుగ రోజు జరిగిన ఒక సంఘటనతో ఆవేశంలో ఆయన పై జరిగిన దాడిలో బ్రెయిన్ డెడ్ తో చనిపోయాడన్నారు. ఇక్కడ చనిపోవాలని దాడి చేసిన సంఘటన కాదని.. రాజకీయాలకు, పార్టీలు, కులాలకు అసలు సంబంధమే లేదన్నారు. దీనిని అడ్డం పెట్టుకుని పరిటాల కుటుంబాన్ని టార్గెట్ చేశారన్నారు. చనిపోయిన వ్యక్తి ఇంటి పేరు వదిలేసి కురుబ లింగమయ్య అంటూ ఆ కులాన్ని రెచ్చగొడుతున్నారని ధ్వజమెత్తారు. గతంలో ప్రకాష్ రెడ్డి ఆత్మకూరులో ఒక వ్యక్తి తన వ్యక్తిగత కారణాలతో హత్యకు గురైతే.. దాన్ని కూడా మాపై నెట్టారన్నారు. గత 15ఏళ్లుగా కులాల్ని అడ్డం పెట్టుకుని నువ్వు రాజకీయాలు చేయడం అంతా చూశారన్నారు. రాప్తాడులో సీటు కోసం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి గొడవలు పడుతూ.. ప్రతిదీ మాకు ఆపాదిస్తున్నారన్నారు. పరిటాల కుటుంబం పేరు చెబితేనే పెద్ద సైకో దృష్టిలో పడుతామన్న ధ్యాస తప్ప వారికి వేరే లేదన్నారు. వారి పార్టీలో ఏం చేసుకున్నా ఫర్వాలేదు కానీ.. మా కుటుంబానికి, పార్టీకి ప్రతిదీ అంటగట్టడం సరైంది కాదన్నారు. కక్షసాధింపులు అంటూ ప్రతిసారి విమర్శలు చేస్తున్నారని.. మీరు గత ఐదేళ్లలో చేసిన దాన్ని మనసులో పెట్టుకుని ఇప్పుడు అలా చేసి ఉంటే.. మీరు ఒక్క రోజు కూడా తట్టుకుని ఉండేవారా అని ప్రశ్నించారు. మీ అన్న మా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని, మా మంత్రి లోకేష్ ను ఎంతగా పచ్చిబూతులు తిట్టాడని దాని పై మేము కక్ష సాధించాలనుకుంటే ఏమయ్యేవారో చూసుకోవాలన్నారు. కురుబలు, బోయలు మా కుటుంబ సభ్యుల్లాంటి వారని.. కులాలతో రాజకీయాలు చేయాల్సిన ఖర్మ మీలాగా మాకు పట్టలేదని పరిటాల సునీత స్పష్టం చేశారు. పాపిరెడ్డిపల్లి ఘటనలో తప్పు ఎవరిదైనా సరే.. మా బంధువులని మేము వెనుకేసుకుని రాలేదని.. ఇప్పటికే ఒకర్ని అరెస్ట్ చేశారన్నారు. బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు రాకుండా.. శవ, కుల రాజకీయాలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. ఆ కుటుంబానికి సాయం చేసేందుకు మేము కూడా సిద్ధంగా ఉన్నామని పరిటాల సునీత అన్నారు...

## రేపటి నుంచి మరో ఉచిత సిలిండర్: నాదెండ్ల



**విశాఖపట్నం :** దీపం-2 పథకం కింద ఇప్పటి వరకు 99 లక్షల మందికి ఉచిత గ్యాస్ సిలిండర్ అందించామని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. లబ్ధిదారులకు ఏప్రిల్ 1 నుంచి జులై 31 మధ్య మరో సిలిండర్ ఇస్తామని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. విశాఖలో మాట్లాడుతూ ఉత్తరాంధ్ర యువతకు ఉపాధి కల్పించాలని పవన్ కళ్యాణ్ తపన పడుతున్నారని చెప్పారు. త్వరలోనే భారీ పెట్టుబడులు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

## మండల వ్యాప్తంగా భక్తీ శ్రద్ధలతో
# రంజన్ పండగ వేడుకలు

**పెనుకొండ :** పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి మండల కేంద్రంలోని భక్తిశ్రద్ధలతో పవిత్ర రంజాన్ పండగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు, పవిత్ర రంజాన్ నెలలో ప్రతి ముస్లిం 30 రోజులు ఉపాసం దీక్ష పూర్తి చేశారు, ఈ సందర్భంగా



ముస్లిం సోదరులు మసీదుల నుండి అల్లాహ్ నామ స్మరణతో ర్యాలీగ ఈద్గాకు చేరుకున్నారు,ఈద్గాలో ప్రత్యేక నమాజ్ చదివించారు,అనంతరం ముస్లిం మత వ్యవస్థాపకుడు మహమ్మద్ ప్రవక్త గురించి ఆయన త్యాగం గురించి వివరించి ఖురాన్ రంజాన్ ఉపవాసం యొక్క గొప్పతనం ను ముస్లీం సోదరులకు చెప్పారు,అనంతరం ప్రత్యేక దూవ చేస్తు సమస్త లోకం బాగుండాలని,హిందు ముస్లిం సొదరూలు అన్నదమ్ములవలే అన్యోయ్యంగ ఉండాలని,పరాయి స్త్రీలను సోదరిమణులులా భావించి,వారీకి గౌరవించాలని,పరాయి మతాన్నీ గౌరవీంచాలని,ప్రతి ముస్లిం సోదరుల కుటుంబం చల్లగ ఉండి,పెళ్ళి కాని ప్రతి ఒక్క ఆడపిల్ల,మగపిల్లలకు అల్లాహ్ దీవెనలతో త్వరగ పెళ్ళిళు ఐ మంచిగ నిండు నురేళ్ళు జీవీంచాలని ప్రార్థనలు చేసారు, మౌలానా,ప్రార్థన తరువాత ముస్లీం సొదరులు ఓకరీమోకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు,ఈ కార్యంలో మహమ్మద్, అక్రమ్, యుడి కుళ్లాయప్ప, మేస్త్రి చాంద్ భాష, షబ్బీర్, ఆన్సర్, మత పెద్దలు ఎత్తున ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు,ఈ రంజాన్ పండుగకు యస్ ఐ రమేష్ బాబు తన సిబ్బంది ఎయస్ ఐ నారాయణస్వామి, కానిస్టేబుల్ జగన్, చంద్ర, భార్గవ్, గట్టి భందోబస్థు నిర్వహించారు.

## ముస్లిం సోదర సోదరీమణులకు....
# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ముత్తుముల

**గిద్దలూరు మార్చి 31సూర్య న్యూస్ :** దాన గుణానికి, పరమత సహనానికి, భక్తి భావానికి రంజాన్ పండుగ ప్రతీక అని, ముస్లిం సోదర సోదరీమణులు ఆనందంగా పండుగ జరుపుకోవాలని గిద్దలూరు ఎమ్మెల్యే శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి గారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గిద్దలూరు నియోజకవర్గంలోని ముస్లిం సోదర సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. మండు వేసవిలో చిన్న పెద్ద తేడా లేకుండా నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు ఆచరించిన ముస్లింలు సోమవారం దీక్షలు ముగించనున్న నేపథ్యంలో అందరికీ అల్లాహ్ ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. ప్రతీ ముస్లిం సోదరుడు తాము సంపాదించిన నగదులో కొంత భాగాన్ని "రంజాన్ పండుగ"ను పురస్కరించుకొని పేదవారికి దానం చేయడం గొప్ప విషయమన్నారు. మనుషులంతా ఒక్కటేనని, సన్మార్గంలో నడవాలని, నీతి నిజాయితీగా



బ్రతకాలని ఖురాన్ సూచి స్తుందని, కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడం బాధ్యతగా భావించాలన్నారు. దేశ ప్రజలందరూ సుఖ సంతోషా లతో ఉండాలని ముస్లిం సోదరులు ప్రార్థనలు చేయా లని ఎమ్మెల్యే ముత్తుముల కోరారు.

## వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా
# నల్ల బ్యాడ్జీలతో ముస్లింల నిరసన

**చిలకలూరిపేట మార్చి 31సూర్య న్యూస్ :** వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా సోమవారం నాడు చిలకలూరిపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఈద్గా ల వద్ద ముస్లిం






మైనారిటీ ప్రజానీకం, ముస్లిం సంఘాలు నల్ల బ్యాడ్జిలతో శాంతియుత ర్యాలీ, నిరసనలు తెలిపాయి. సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ.. మైనారిటీల హక్కులకు ముప్పుగా భావించే వక్ఫ్ బోర్డు బిల్లుకు ప్రతిపాదిత సవరణలకు వ్యతిరేకంగా ఈ నిరసన చేపడుతున్నామని తెలిపారు. ఈ సవరణలు ముస్లింలను మాత్రమే కాకుండా ఇతర మైనారిటీ వర్గాలను కూడా ప్రభావితం చేస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించి కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని వారు కూటమి ప్రభుత్వాన్ని కోరారు.వక్ఫ్ బోర్డు గతంలో వక్ఫ్ సవరణ బిల్లు 2024ను వ్యతిరేకించింది, దీనిని ముస్లిం సమాజం, వక్ఫ్ సంస్థలను లక్ష్యంగా చేసుకునే "తిరోగమన చర్య"గా పేర్కొంది. ఈ బిల్లు వక్ఫ్ బోర్డు స్వయంప్రతిపత్తిని నాశనం చేస్తుందని, వక్ఫ్ ఆస్తులను ప్రభుత్వ నియంత్రణలోకి తీసుకువస్తుందని బోర్డు వాదించింది. నేడు నిరసన ఆంధ్ర ప్రదేశ్ లోని మైనారిటీ వర్గాల నుంచి ప్రతిపాదిత సవరణలపై కొనసాగుతున్న ఆందోళనలు, వ్యతిరేకతను హైలైట్ చేస్తుంది. ఇట్టి కార్యక్రమంలో మసీదు కమిటీ సభ్యులు , ముస్లిం మైనార్టీ ప్రజలు పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పేటలో సందడి చేసిన కళ్యాణ్ రామ్

**అర్జున్ సన్నాఫ్ వైజయంతి మూవీ సాంగ్ రిలీజ్ చేసిన కళ్యాణ్ రామ్**

**నరసరావుపేట మార్చి 31సూర్య న్యూస్ :** ప్రముఖ సినీనటుడు నందమూరి కళ్యాణ్ రామ్ నరసరావుపేటలో సందడి చేశారు. కళ్యాణ్ రామ్, సీనియర్ నటి విజయశాంతి ప్రధాన పాత్రల్లో నటించిన అర్జున్ సన్నాఫ్ వైజయంతి మూవీ ఇటీవలే షూటింగ్ పూర్తి చేసుకుంది.



సినిమా ప్రమోషన్ లో భాగంగా, ఈ సినిమాకి సంబంధించిన ఓ పాటను స్థానిక రవి కళామందిర్ థియేటర్ లో సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా కళ్యాణ్ రామ్ సినిమా పాటకు అనుగుణంగా స్టెప్పులు వేసి నందమూరి అభిమానులను అలరించారు. కళ్యాణ్ రామ్ స్టెప్పులకు థియేటర్లో అభిమానులు ఈలలు వేసి చప్పట్లు కొడుతూ ఆనందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడా అరవింద బాబు కుమారుడు డాక్టర్ చదరవాడ ఆదిత్య పాల్గొని, కళ్యాణ్ రామ్ కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కోటప్పకొండలో వేంచేసియున్న మహిమాన్వితమైన శ్రీ మేధా దక్షిణామూర్తి చిత్రపటాన్ని ఆయనకు అందించారు. కార్యక్రమానికి మూవీ ఆర్టిస్టులు, టెక్నీషియన్స్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## చంద్రబాబు, పవన్‌లపై...
# అంబటి ఘాటు వ్యాఖ్యలు

**ఏపీ స్టేట్ బ్యూరో మార్చి 31సూర్య న్యూస్ :** రాష్ట్ర సీఎం చంద్రబాబుపై మాజీ మంత్రి అంబటి రాంబాబు ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో సంపద సృష్టిస్తామని చెప్పారుగా. 9 నెలల్లో ఎంత సంపద సృష్టించారో చెప్పాలని డిమాండ్ చేశారు. గుంటూరులో మీడియాతో మాట్లాడుతూ కొత్త పథకాల ఊసే లేదని, రాష్ట్రాన్ని మరింత పేదరికంలోకి



నెడుతున్నారన్నారు. లోకేష్ డబ్బులు వసూలు చేసి పవన్ కి ప్యాకేజీ ఇస్తున్నాడని ఆరోపించారు. పోలవరంపై చర్చకు తాను ఎప్పుడైనా సిద్ధమేనని సవాల్ విసిరారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన
# చంద్రబాబు, పవన్, జగన్

**ఏపీ స్టేట్ బ్యూరో మార్చి 31సూర్య న్యూస్ :** రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు ప్రజాప్రతినిధులు, నేతలు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.ఆంధ్రప్రదేశ్




ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి 'ఎక్స్' వేదికగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.నెల రోజులపాటు కఠిన ఉపవాస దీక్షలు, ఖురాన్ పఠనం, ప్రార్థనలతో రంజాన్ మాసం ముగిసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. జకాత్ పేరుతో సాటి వారిని ఆదుకునే దయాగుణం ముస్లిం వర్గంలోని మానవత్వానికి ప్రతిరూపమని ఆయన పేర్కొన్నారు. పేద కుటుంబాల సముద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు అల్లా దయ వల్ల విజయవంతం కావాలని చంద్రబాబు ఆకాంక్షిస్తూ అందరికీ పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఇస్లాంపై విశ్వాసం ఉన్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక రంజాన్ శుభాకాంక్షలు అంటూ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఖురాన్ అవతరించిన పవిత్ర మాసం ఇది అని ఆయన అన్నారు.భక్తిశ్రద్ధలతో కఠినమైన ఉపవాస దీక్షలు ముగించుకుని ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీక అయిన రంజాన్ పండుగను జరుపుకుంటున్న ముస్లిం సోదర సోదరీమణులందరికీ శుభాకాంక్షలు అంటూ వైఎస్ జగన్ ట్వీట్ చేశారు. అల్లా చూపిన మార్గంలో నడవాలని, అల్లా చల్లని దీవెనలు అందరికీ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు.

## జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న ఆదేశాలతో..
# వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు.. డి.ఎస్.పి

**కదిరి డియస్పి కార్యాలయము వద్ద చలివేంద్రాన్ని ప్రారంభించిన..**

**కదిరి :** వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది అని కదిరి డిఎస్పి శివన్నారాయణ స్వామి తెలిపారు.కదిరి హిందూపురము రోడ్డు నందు గల డియస్పి కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని డిఎస్పీ గారు సోమవారం ప్రారంభించారు.



ఎండాకాలంలో ఈ దారిలో వెళ్లే ప్రయాణికులకు, ప్రజలకు దాహార్తిని తీర్చేందుకు ఎంతో ఈ చలివేంద్రం ఉపయోగపడుతుందన్నారు ఈ కార్యక్రమంలో కదిరి టౌన్ సి నారాయణరెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేసిన
# మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల మార్చి 31సూర్య న్యూస్ :** జిల్లా లోని వేలాది నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా కిట్లను ఆదివారం పంపిణీ చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని, నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గం లోని వేలాది నిరుపేద ముస్లిం కుటుంబాలకు ఆదివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం రాజ్ టాకీస్ నందు మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ చేతుల మీదుగా , సొంత నిధులతో రంజాన్ తోఫా కిట్లను అందజేసి మానవతా దృక్పథాన్ని చాటుకున్న మంత్రి ఫరూక్ ఈ కార్యక్రమంలో గోస్పాడు మండలం, నంద్యాల మండలం, నంద్యాల పట్టణం పరిధిలోని ముస్లిం కుటుం బాలకు రంజాన్ తోఫాను అందజేశారు. తద్వార నంద్యాల నియోజకవర్గంలోని నిరుపేద ముస్లిం కుటుంబాలకు ఈ రంజాన్ మరింత ప్రత్యేకమైంది.





ఈ తోఫాలో ఒక నెలకు సరిపడా 10 రకాల నిత్యావసర సరుకులు ఉండగా, వేలాది మంది లబ్ధిదారులకు అందజేయడం ద్వార రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ కుటుంబం ముస్లిం సోదరుల ముఖాల్లో చిరునవ్వు నింపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 1న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా నల్లమాడ మండలంలో పింఛన్ల పంపిణీ తో పాటు పశు నీటి తొట్టెల నిర్మాణ పనులను ప్రారంభించనున్న

# ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి

**పుట్టపర్తి** : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పుట్టపర్తి నియోజకవర్గం లోని నల్లమాడ



మండలంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతులమీదుగా పింఛన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నారు. అంతేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన ఉపాధి హామీ పథకంలో భాగంగా పశువులకు దాహార్తి తీర్చేందుకు ప్రతి పంచాయతీలో చేపట్టిన నీటి తొట్టె నిర్మాణా పనులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై ఈ పనులు ప్రారంభిస్తారు. నల్లమాడ మండలంలోని ఎర్ర వంక పల్లి లో ఉదయం 9 గంటలకు ప్రారంభిస్తారు. అక్కడి నుంచి రెడ్డిపల్లి లో ఉదయం 9.30 గంటలకు, నల్లసింగయ్య గారి పల్లి లో 10 గంటలకు , ఎద్దుల వారి పల్లి తండాలో 10 30 గంటలకు, దొన్నికోటలో 11 గంటలకు , పులగంపల్లి పంచాయతీలో మధ్యాహ్నం 12 గంటలకు పింఛన్ల పంపిణీ కార్యక్రమం తో పాటు నీటి తొట్టెల నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభిస్తారు. అక్కడినుండి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సొంత గ్రామమైన ఓరువాయి పంచాయతీలో జరిగే ఎల్లమ్మ జాతరకు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పి వి కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట్ కృష్ణ కిషోర్ రెడ్డి కుటుంబ సభ్యులు హాజరుకానున్నారు. ఎమ్మెల్యే ,మాజీ మంత్రి పర్యటన సందర్భంగా ఆయా మండలాల్లోని స్థానిక కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు , స్థానిక నాయకులు కార్యకర్తలు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గారి పీ ఆర్వో సంతోష్ రెడ్డి ఈ సందర్భంగా కోరారు. అదేవిధంగా ఎమ్మెల్యే పర్యటన సందర్భంగా ఆయా ప్రాంతాల్లో జరిగే ఈ కార్యక్రమాలకు న్యూస్ కవరేజ్ ఇవ్వగలరని స్థానిక పాత్రికేయ సోదరులను కోరుతున్నాము.

## ఏప్రిల్ 14న జై భీమ్ ర్యాలీని

# విజయవంతం చేయండి

**పుట్టపర్తిలో గోడ పత్రాలను విడుదల చేసిన బహుజన చైతన్య వేదిక నాయకులు**

**ర్యాలీకు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చిన హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ**

**పుట్టపర్తి** : ఏప్రిల్ 14న భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది



శివరామకృష్ణ ఆధ్వర్యంలో పెనుకొండ వై.జంక్షన్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించబోయే జై భీమ్ ర్యాలీ మహాసభకు సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఎస్సీ,ఎస్టీ ,బీసీ,మైనార్టీ, బహుజనులు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని బహుజన చైతన్య వేదిక నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం పుట్టపర్తి పట్టణంలోని సాయి ఆరామం నందు బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో జై భీమ్ ర్యాలీ గోడపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ పూలే,అంబేద్కర్ భావజాలాన్ని,ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి,వారు కన్న కలలను నిజం చేయడానికి బహుజనులు ముందుకు రావాలన్నారు. అలాగే పెనుకొండ పట్టణంలో తలపెట్టిన ఈ ఉద్యమంలో ప్రతి ఒక్కరు పాల్గొని భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం జిల్లా కురుబ సంఘం అధ్యక్షులు సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ "మనమెంతో – మనకంత" అనే నినాదంతో ముందుకువెళ్తున్న బహుజన చైతన్య వేదిక కు బహుజనుల మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఆకాంక్షించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు అయినా కూడా నేటికీ దేశంలో బహుజనులకు సరైన గుర్తింపు లేదన్నారు. కావున ఏప్రిల్ 14న నిర్వహించే అంబేద్కర్ జయంతిని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా కురుబసంఘం ప్రధాన కార్యదర్శి రవికుమార్, గౌరవ అధ్యక్షుడు రొద్దం బాబు,గౌరవ సలహాదారులు డివిఎంసి మెంబర్, బీచగానిపల్లి రామాంజినప్ప, ఉపాధ్యక్షుడు రంగేపల్లి నాగరాజు, నాయకులు నరసింహప్ప,సాయి,వెంకటేష్,ఓబుల్ కుమార్, పైపల్లి నరసింహులు, రాంపురం రామంజి, పైడేటి రాందాస్, ఆంద్రస్, బోయ పసుల బాబు,నరేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## నల్లమాడ పోలీస్ స్టేషన్ పరిధిలో

# పోక్సో కేసు నమోదు

**నల్లమాడ** : నల్లమాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో ఒక మైనర్ బాలికను ప్రేమ పేరుతో వెంటపడి వేధించి బాలిక కుటుంబ సభ్యుల పైన దాడికి పాల్పడిన సోము అనే వ్యక్తి మరియు అతని కుటుంబ సభ్యులు ఐదుగురిపైన ఫోక్సోకేసును నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం అయినది. ఈ సందర్భంగా ప్రజలకు పోలీసువారి హెచ్చరిక ఏమనగా, ఎవరైనా మైనర్ బాలికలను ప్రేమ పేరుతో వేధించి వారి కుటుంబాలకు ఇబ్బందులు కలిగిస్తే వారి పైన కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని నల్లమడ సిఐ గారు హెచ్చరించారు.

## బాటసారుల దాహార్తి తీర్చడం కోసం...

# చలివేంద్రాలు ఏర్పాటు

**హిందూపురం** శాసనసభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు హిందూపురం పురపాలక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో ప్రధాన కూడళ్ళలో 5 చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉగాది పర్వదినం రోజు రెండు కేంద్రాలు ఏర్పాటు చేయగా తాజాగా సోమవారం మరో మూడు కేంద్రాలను మున్సిపల్ చైర్మన్ డి ఈ రమేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ డి ఈ రమేష్ కుమార్ ,కమిషనర్ సంగం శ్రీనివాసులు మాట్లాడుతూ వేసవికాలంలో బాటసారులు వివిధ పనుల నిమిత్తం పట్టణంలో వస్తూ ఉంటారని వారి దాహార్తి తీర్చడం కోసం శాసనసభ్యులు నంద మూరి బాలకృష్ణ ఆదేశించిన విధంగా ప్రధాన కూడలిలో ఐదు చలవేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మున్సిపల్ కార్యాలయం, రహమత్పూర్ సర్కిల్ ,ఎన్టీఆర్ సర్కిల్, చిన్న మార్కెట్, పాత బిపిఎల్ షోరూం వద్ద ,ఆర్టీసీ బస్టాండ్ ముందు తదితర ప్రాంతాల్లో కోసం చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం చేసినట్లు తెలిపారు. చలివేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుతూ ఫిల్టర్ వాటర్ ను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఇ మోహన్, ఏ ఈ లు జనార్ధన్, శంకర్ మున్సిపల్ కౌన్సిలర్లు అహమ్మద్ ,మల్లికార్జున, మహాలక్ష్మి, భారతి, నాగేంద్రమ్మ,దుర్గా మంజుల నాగమణి నాయకులు హరీష్,




అంజలి రెడ్డి, సతీష్ కుమార్ , రాఘవేంద్ర, ఇర్షాద్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజులపాటు ఆలయాల

# దర్శనం నిలిపివేత

**మడకశిర** : మడకశిర మండలంలోని భక్తరహల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి, జిల్లాడగుంట ఆంజనేయస్వామి దేవాలయం దర్శనాలను రెండు రోజులపాటు నిలిపివేస్తున్నట్లు దేవాదాయ శాఖ అధికారి నరసింహారాజు తెలిపారు. పై దేవాలయంలో పనిచేసిన అర్చకుడు నారాయణప్ప మృతి చెందడం తో మంగళ, బుధవారం రెండు రోజుల పాటు స్వామివారి దర్శనాలను నిలిపివేయడం జరిగింది అని బుధవారం ఆలయ పరిశుభ్రత చేపట్టి గురువారం నుండి భక్తులకు దర్శనం ఉంటుందని కావున భక్తులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఆలయ అధికారి నరసింహ రాజు కోరారు.

## ధర్మవరం,వినాయక కూచిపూడి నృత్యాలయంకు

# ఐదు స్వర్ణ మంజరి అవార్డులు

**ధర్మవరం** : ధర్మవరం పట్టణంలో నిర్వహిస్తున్నటువంటి వినాయక కూచిపూడి నృత్యాలయం,కు గురువు శ్రీలేఖ స్వర్ణ గిరీశ్వర, విద్యార్థులకు "స్వర్ణ మంజరి" అవార్డులు వరించాయి. శ్రీ వాగ్దేవి వాద్య సంగీత కళానృత్య సంస్కృతి సంస్థ వారు, ఈనెల 29–




శనివారం రోజున,స్వర్ణగిరి వెంకటేశ్వర దేవస్థానం భువనగిరి హైదరాబాద్ లో నిర్వహించిన, శ్రీ విశ్వావసునామ సంవత్సర ఉగాది పురస్కారాలు భాగంగా ధర్మవరం పట్టణానికి చెందిని వినాయక కూచిపూడి నృత్యాలయం ధర్మవరం కు చెందిన స్టూడెంట్స్ కు,సునీత, అమృత,హేమావతి, నవ్యశ్రీ, వన్యశ్రీ, లకు ఐదు అవార్డులు రావడం జరిగిందని, గురువు శ్రీలేఖ తెలిపారు. ఈ సందర్భంగా నృత్య కళాకారులకు గురువుతో పాటు తల్లిదండ్రులు, కళాకారుల అభిమానులు కుటుంబ సభ్యులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

## చరిత్ర పరిశోధకుడు మైనా స్వామికి

# ఉగాది పురస్కారం

**గోరంట** : మండలంలోని కరావులపల్లి గ్రామానికి చెందిన చరిత్ర పరిశోధకుడు మైనా స్వామికి ఉగాది పురస్కారం లభించింది. ఇందులో భాగంగా ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా విజయవాడలోని తుమ్మలపల్లి



కళాక్షేత్రంలో ఆదివారం ఆయన పురస్కారం అందుకున్నారు. చారిత్రక పరిశోధనలు శిలా శాసనాలు పురాతన ఆలయాల విశిష్టతను వెలికితీయడంలో ను, పత్రిక ద్వారా బాహ్య ప్రపంచానికి తెలియజేయడంలో ఆయన విశిష్ట సేవలు అందించారు. అందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పురస్కారాలకు ఎంపిక చేసి అవార్డు అందజేసింది.

# పలువురికి వెంకట్రామ్ పరామర్శ

**అవనిగడ్డ** నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ సోమవారం నాగాయలంక మండలంలో పలువురిని పరామర్శించారు. నాగాయలంక మండలం గుల్లలమోదలో గ్రామ




సర్పంచ్ మేడా బసవమ్మ భర్త, సీనియర్ టీడీపీ నాయకులు మేడా బుజ్జాలు ఇటీవల గుండె శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆయనను పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. నాగాయలంకలో జనసేన పార్టీ నాయకుడు రేమాల బాబూరావుకు ఇటీవల చెయ్యి విరిగి చికిత్స అనంతరం ఇంటి వద్ద కోలుకుంటుండగా ఆయనను పరామర్శించారు.ఆయన వెంట నాగాయలంక డీసీ అధ్యక్షులు బండ్రెడ్డి నాగ మల్లికార్జునరావు (చినబాబు), టీడీపీ మండల అధ్యక్షులు మెండు లక్ష్మణరావు (చంటి), టీడీపీ టౌన్ అధ్యక్షులు ఉప్పల ప్రసాద్, టీడీపీ నాయకులు రేమాల బాబూరావు, కొక్కిలిగడ్డ నాగరాజు, మాజీ సర్పంచ్ దాసరి రాంబాబు, భోగిరెడ్డి బుజ్జిబాబు, మైలా హరిబాబు, యలవర్తి ఆది, జనసేన పార్టీ నాయకులు బండ్రెడ్డి హరి, మల్లికార్జునరావు, కమతం నరేష్, బండ్రెడ్డి శ్రీను, బొడ్డు విజయ్, ముమ్మారెడ్డి సురేష్ తదితరులు ఉన్నారు.

# టీడీపీతోనే మైనార్టీల అభివృద్ధి సాధ్యం..అర్బన్ టీడీపీ నాయకులు

**అనంతలో ఘనంగా రంజాన్ పండుగ.. శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దగ్గుపాటి**

**ఈద్గాలలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న టీడీపీ నాయకులు...ప్రతి ఒక్కర్నీ ఆప్యాయంగా పలుకరిస్తూ శుభాకాంక్షలు తెలిపిన నాయకులు**

**అనంతపురం** : తెలుగుదేశం పార్టీతోనే మైనార్టీల అభివృద్ధి సాధ్యమని అనంతపురం అర్బన్ టీడీపీ నాయకులు అన్నారు. నగరంలో సోమవారం రోజు రంజాన్ పండుగల జరిగింది. ముస్లిం సోదరీ సోదరీమణులకు ఎమ్మెల్యే దగ్గుపాటి శుభాకాంక్షలు తెలియజేశారు. నగరంలోని డ్రైవర్స్ కాలనీలోని ఈద్గాతో పాటు పలు చోట్ల ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ ప్రార్థనల్లో ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ గంగారం, యువ నాయకుడు సుందర్, మాజీ గ్రంధాలయ చైర్మన్ గౌస్ మోద్దిన్ తో పాటు ఇతర అర్బన్ టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులను ఆప్యాయంగా పలుకరిస్తూ ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ పర్వదినం అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు కఠోర ఉపవాసం చేస్తూ.. దైవ ప్రార్థనల్లో పాల్గొన్నారని వారిపై అల్లా దయ, కృప ఉండాలని ఆకాంక్షించారు. అర్బన్ నియోజవర్గంలో ఎమ్మెల్యే దగ్గుపాటి



ముస్లిం, మైనార్టీల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక..వారి కోసం గతంలో ఎప్పుడూ లేని విధంగా బడ్జెట్ కేటాయించారన్నారు. త్వరలోనే వారు ఆశించిన విధంగా అన్ని పథకాలు అమలవుతాయన్నారు. ఈ టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, కార్పొరేటర్ జనబలం బాబా, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైఫుద్దీన్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటప్ప, రాయల సీమ వలి సంఘం జిల్లా యువజన అధ్యక్షుడు తొండపునాటి రమేష్, బెస్త సాధికార కమిటీ రాష్ట్ర నాయకుడు చేపల హరి, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, ముస్తాక్, జోగి రాజేంద్ర, మైనార్టీ నాయకులు ఇషాక్, మణికంఠ బాబు, మాజీ ఎంపీపీ ఇస్మాయిల్, నూర్ మహమ్మద్, చెక్క నాగేంద్ర, టిడిపి నాయకులు, మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.